


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :236 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 7 సెప్టెంబర్ 2026 | వెల : 4/-


# వాడీవేడిగా అసెంబ్లీ



- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం!
- సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది. ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు - మిగతా3లో

## కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్డీఆర్ఎఫ్





## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్ధాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది



- ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

## పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

- హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..
- ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



హైదరాబాద్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు. - మిగతా3లో



## విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రోం కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

# ఉభయసభల్లో ఎండగట్టాలి

- కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన
- ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలి
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్
- ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం
- హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉద్ధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ సూచించారు. ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని అన్నారు. అసెంబ్లీ, - మిగతా3లో



## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

# కుప్పకూలిన హాస్టల్ భవనం

దేశ రాజధానిలో ఘోర విషాదం జరిగింది. ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సత్య నికేతన్‌లో ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇందులో బాలుర పీజీ వసతి గృహం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. భవన శిథిలాల కింద పలువురు విదార్థులు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకున్నారు, ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బేస్‌మెంట్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్న ఈ భవనం సుమారు 50 ఏళ్ల క్రితం నాటిది. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు, నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భవనం కుప్పకూలింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో బేస్‌మెంట్‌లో నీరు చేరి పునాది బలహీనపడటంతోనే భవనం కూలిపోయి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. భవనం కూలిన వెంటనే ఢిల్లీ పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఢిల్లీ ఫైర్ సర్వీస్, డీడీఎంఏ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిమాపక వాహనాలు, క్యాట్స్ అంబులెన్సులను రంగంలోకి దించారు.

రెస్క్యూ బృందాలు శిథిలాలను తొలగిస్తూ బాధితుల కోసం గాలింపు చేపట్టాయి. ఇప్పటివరకు 8 మందిని బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు ఆస్పత్రికి తరలించే సమయానికే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. రెస్క్యూ చర్యల్లో గాయపడిన ఓ సిబ్బందికి చికిత్స అందించి డిశ్చార్జి చేశారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు. 40 నుంచి 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని వారు అంచనా వేస్తున్నారు.



### విద్యార్థులతో నిండే ప్రాంతం

సత్య నికేతన్ ప్రాంతంలో ఇరుకైన వీధుల వెంట అనేక పీజీ వసతులు, హోటళ్లు, తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన పలు కళాశాలలు సమీపంలోనే ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ నివసిస్తుంటారు. స్థానిక ఢిల్లీ పోలీసు సిబ్బంది రాజెన్ ఛెత్రి తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనంలో సుమారు 15 గదులు ఉండేవి. ఒక్కో గదిలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు ఉండేవారు. కేరళ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ఉండేవారని తెలిపారు. మోతీలాల్ నెహ్రూ కాలేజ్, ఆత్మారామ్ సనాతన్ ధర్మ కాలేజ్, శ్రీ వెంకటేశ్వర కాలేజీల్లో చదివే విద్యార్థులు ఈ పీజీలో ఉండేవారని, ఒక్కో బెడ్‌కు సుమారు రూ.12 వేల వరకు అద్దె చెల్లించేవారని చెప్పారు.

### ఘటనాస్థలికి సీఎం, ఎల్‌జీ

ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, లెఫ్టినెంట్ గవర్నర్ తారన్‌జీత్ సింగ్ సంధు, పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఎంపీ బాన్సురీ స్వరాజ్ ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న భవనాన్ని ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఢిల్లీ సీఎంతో పాటు పోలీస్ కమిషనర్, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్‌తో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా తన గోవా పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

### భవన యజమాని కోసం గాలింపు

'హాస్టల్ డేజ్' పేరుతో ఈ భవనంలో పీజీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవనం యజమాని గురుగ్రామ్‌లో ఉంటున్నట్లు వెల్లడించారు. ఘటనపై ఎఫ్‌ఐఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. భవనం యజమాని ఆచూకీ కోసం ఏడు నుంచి ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నిర్మాణ నాణ్యత, భవనం నిర్వహణ, బేస్‌మెంట్‌లో జరుగుతున్న పనులు తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

### స్పందించిన కాంగ్రెస్

ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని కోరారు. ఈ కష్ట సమయంలో బాధితులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కళాశాలలు, విశ్వవిద్యాయాల్లో మంచి హాస్టళ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇలాంటి పరిస్థితుల్లో నివసించాల్సి వస్తోందని అన్నారు. ప్రతివిద్యార్థి ప్రాణం అమూల్యమైనది, రక్షణ కల్పించాలని ఎక్స్?లో పోస్ట్ చేశారు.

# పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు. 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్?వర్క్?ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్?ను పునర్వ్యవస్థీకరించి, దాని



సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్?షా చెప్పారు. "మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్?కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్?లైన్?ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్?ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్? షా స్పష్టం చేశారు.

### మా పాలనలో కశ్మీర్ ప్రశాంతం!

ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్? 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

### నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!

ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్? షా అన్నారు. "తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు 'రెడ్ (మావోయిస్టు) కారిడార్?' నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కన్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

### పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!

2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్?వర్క్?లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్?-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్? నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్

వివిధ దేశాలు, ఖండాల విస్తీర్ణాన్ని మరింత కచ్చితంగా తెలిపేలా ఐక్యరాజ్యసమితి ఆమోదించిన ప్రపంచ పటానికి సంబంధించి భారత్ కీలక స్పష్టీకరణ ఇచ్చింది. సరికొత్త ప్రపంచ పటంలో కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్?లను భారత అధికారిక మ్యాప్ ప్రకారమే చూపించాలని స్పష్టం చేసింది. దేశ భూభాగాన్ని తప్పుగా లేదా తప్పుదోవ పట్టించేలా చిత్రీకరిస్తే దాన్ని అంగీకరించబోమని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సహా భారత సార్వభౌమ భూభాగాన్ని దేశ అధికార పటం ప్రకారమే చూపాల్సి ఉంటుంది. భారత భూభాగాన్ని తప్పుగా లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చిత్రీకరించడం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై దేశ వైఖరి స్పష్టమైనది, స్థిరమైనది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది కాదు. ఖండాల భూభాగాలను వాటి సాపేక్ష పరిమాణాలకు అనుగుణంగా చూపించే ఈక్వల్-ఏరియా మ్యాప్ ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ప్రాథమిక సూత్రానికే మద్దతు ఇచ్చాం. అంతేకానీ ఏదైనా ఒక నిర్దిష్ట ప్రపంచ పటం, ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణను ఆమోదించినట్లు కాదు. ఈ తీర్మానం ఏదైనా నిర్దిష్ట ప్రపంచ పటాన్ని అధికారికంగా స్వీకరించడం లేదా దానికి ధ్రువీకరణ ఇవ్వడం లేదు. అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద ప్రాంతాలు, ప్రాంతాల పేర్లు వంటి రాజకీయ కార్టోగ్రఫీ అంశాలను కూడా ఇది పరిష్కరించదు' అని రణధీర్? జైస్వాల్ తెలిపారు.

### పటాల రూపకల్పనపై ప్రపంచవ్యాప్తంగా చర్చ

ప్రపంచ పటాల్లో ఖండాల పరిమాణాలు, ఆకృతులను ఎలా చూపించాలన్న అంశంపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సంప్రదాయ మర్కేటర్ ప్రొజెక్షన్‌లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ పరిమాణం కంటే పెద్దవిగా కనిపిస్తాయన్న విమర్శలు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఖండాల విస్తీర్ణాలను సాపేక్షంగా ఖచ్చితంగా చూపించే ఈక్వల్-ఏరియా ప్రొజెక్షన్లను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తాజా యూఎన్ తీర్మానం తీసుకొచ్చారు. ఇది సెప్టెంబర్ 4న ఆమోదం పొందింది. కరెక్ట్? ది మ్యాప్? అనే నినాదంతో ఐరాస సర్వసభ్య సమావేశంలో ఆఫ్రికాలోని టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి భారత్?తో సహా 164 దేశాలు మద్దతు తెలిపాయి. అమెరికా ఒక్కటే మాత్రం వ్యతిరేకంగా ఓటు వేసింది. ఎస్టోనియా, జార్జియా, లిథువేనియా, మోల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అయితే ఈ కొత్త ప్రపంచ పటంలో భారత్?, ఆఫ్రికాలు ప్రస్తుతానికి కంటే పెద్దగా కనిపించనున్నాయి. అమెరికా కొంత చిన్నదిగా కనిపించనుంది. అయితే దేశాల వాస్తవ సరిహద్దుల్లో ఎటువంటి మార్పులు ఉండవు. 16వ శతాబ్దంలో నౌకాయానం



కోసం రూపొందించిన మర్కేట పటాన్ని ఐరాస తీర్మానం కాలం చెల్లినదిగా ప్రకటించింది. ప్రపంచ పటాన్ని మరింత కచ్చితంగా చూపే కొత్త పటాన్ని ప్రామాణికంగా ప్రకటిస్తూ ఐరాస ప్రవేశపెట్టిన తీర్మానం ఉద్దేశాన్ని మేం స్వాగతిస్తున్నాం అని ఐరాసలో భారత ప్రతినిధి రఘు పురీ పేర్కొన్నారు.

తీర్మానంపై ఓటింగ్ సందర్భంగా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. మరింత కచ్చితమైన, సమతుల్యమైన కార్టోగ్రఫీ విధానాలను ప్రోత్సహించాలన్న తీర్మానం ఉద్దేశాన్ని భారత్ స్వాగతిస్తోందని ఐరాసలోని భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ రఘు పూరీ తెలిపారు. ప్రపంచ భౌగోళిక స్వరూపాన్ని, వివిధ ప్రాంతాల పరిమాణాలను సమాజాలు ఎలా అర్థం చేసుకుంటాయన్న విషయంలో పటాలకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రపంచ పటాల్లో భూభాగాల వాస్తవ విస్తీర్ణానికి తగిన ప్రాతినిధ్యం ఉండటం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ తీర్మానికి మద్దతు ఇవ్వడానికి ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్?ను సమర్థించినట్లుగా భావించకూడదని తెలిపారు. తీర్మానాన్ని విస్తృతంగా ఈక్వల్ ఏరియా మ్యాప్? ప్రొజెక్షన్స్? వినియోగించడం, వాటిని పరిగణనలోకి తీసుకోవడాన్ని ప్రోత్సహించేదిగా మాత్రమే అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్దిష్టంగా ఈక్వల్ ఎర్త్ లేదా మరేదైనా ఒకే పట విధానాన్ని ఆమోదిస్తున్నట్లు భావించరాదని స్పష్టం చేశారు.

## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

ప్రధాని నరేంద్ర మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ యూనివర్సిటిలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమం గురించి మాట్లాడకుండా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చేశారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై రాజకీయ ముద్రలు వేస్తున్నారని విమర్శించారు. విమర్శనాత్మక ప్రశ్నలను అణచివేయడానికి, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలను కించపరిచే విశేషణాలను వాడడం ఆయనకు అలవాటుగా మారిందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "ప్రధాని మోదీ- మీరు నిన్న ఢిల్లీ యూనివర్సిటీలోని ఎస్?ఆర్?సీసీని సందర్శించారు. దేశ యువత, విద్య, వారి భవిష్యత్తుపై మాట్లాడడానికి అది ఒక మంచి అవకాశం. కానీ మీరు యువత వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు బదులుగా, మీ ప్రసంగం కాస్త మరో రాజకీయ ప్రచారంగా మార్చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలను అణచివేయడానికి, సొంత వైఫల్యాలను దాచడానికి మీరు ప్రతిపక్షాలకు కొత్త విశేషణాలను సృష్టిస్తున్నారు. నారాజ్ ఫూఫా (కోపదారి మేనమామ), దిమాగీ నక్సల్, అర్బన్ నక్సల్, ఖాన్ మార్కెట్ గ్యాంగ్, ఆందోళనజీవి, పరాన్నజీవి ఇలా చాలా విశేషణాలు మారుతూ ఉన్నప్పటికీ, మీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదు."

### ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

యువత రిపోర్ట్ కార్డులో పెరుగుతున్న నిరుద్యోగం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్‌లు, ఖరీదైన విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి లాంటివి ఉన్నాయని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ- మీరు అందనంత దూరంలో ఉన్నప్పుడే మీకు ప్రత్యేక పరిచయ కార్యక్రమం అవసరం అవుతుంది. మోదీ తన రిపోర్టు కార్డు చూపించారు. దేశ యువత కూడా తన రిపోర్టు కార్డుతో సిద్ధంగా ఉంది. ఆ రిపోర్టు కార్డులో నిరుద్యోగం, ఏళ్ల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, రోజురోజుకూ ఖరీదు అవుతున్న విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి మొదలైనవి ఉన్నాయి. అందుకే విద్యార్థుల గొంతుక వినండి. సమస్యను పక్కదారి పట్టించడం వల్ల అవి పరిష్కారం కావు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### యాంగ్రీ అంకుల్స్

శనివారం ప్రధాని మోదీ శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించేవారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారిని 'యాంగ్రీ అంకుల్స్' అని అభివర్ణించారు. మోదీ ఎస్ఆర్‌సీసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఈ క్యాంపస్ వెలుపల, మీకు ఒక కొత్త ప్రపంచం కనిపిస్తుంది. మీరు రెండు రకాల వ్యక్తులను కలుస్తారు. మొదటి రకం వారు సమాజం శక్తిని దేశ శక్తిగా మార్చే వ్యక్తులు. ఇక రెండో రకం వాళ్లు ఏ పని ప్రారంభమైనా యాంగ్రీ అంకుల్‌లాగా మారిపోతారు. ప్రతి పనిని వ్యతిరేకించడమే వారి పని. వారికి ఒకే ఒక డైలాగు తెలుసు- 'దీని అవసరం ఏముంది'. మేము ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాన్ని (స్టాట్యూ ఆఫ్ యూనిటీ) నిర్మిస్తున్నప్పుడు, కొందరు ఫూఫాలు (అసంతృప్తితో ఉండే బంధువులు) దీని అవసరం ఏముందని అన్నారు. మేము హైస్పీడ్ రైళ్లు, యూపీఐ ప్రారంభించినప్పుడు కూడా అలానే అన్నారు. కానీ వారందరికీ భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. దేశానికి అవసరమైన పనిని చేయడానికి భారతదేశాన్ని ఎవరూ అపలేరు" అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీపై ఖర్గే విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల గొంతు వినండి



మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థుల సమస్యలకు కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామక ప్రక్రియ కాదని, మొత్తం వ్యవస్థపై వారికి నమ్మకం దెబ్బతినడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల గొంతు విని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే 'ఛత్రోం కీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) మరింత బిగ్గరగా వినిపిస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మహారాష్ట్రలో విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు చేపడుతున్నారని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పరీక్షలు, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యలతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ఒక్క అంశానికి పరిమితమైన సమస్య కాదని, విద్యా వ్యవస్థ, నియామక ప్రక్రియ, ప్రభుత్వ సంస్థలపై విద్యార్థుల్లో నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రాహుల్ ఆరోపించారు. పేపర్ లీకులు, నియామకాలు నిలిచిపోవడం వంటి అంశాలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యా ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని, హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, నాణ్యత లేని ఆహారం వంటి సమస్యలను కూడా ఆయన ప్రస్తావించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)లోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

"మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. దీనికి కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామకం కాదు. మొత్తం వ్యవస్థపై పూర్తిగా దెబ్బతిన్న విశ్వాసమే. కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా, ప్రతి విద్యార్థి బీజేపీ పాలన వల్ల బాధపడుతున్నారు. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, భరించలేని విద్యా ఖర్చు, హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, విషంలాంటి ఆహారం, డీబీటీలో మోసాలు. ఇప్పుడు ఎంపీఎస్సీ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థను తమ ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదే. ప్రభుత్వం వారి గొంతు విని తక్షణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే న్యాయం జరిగే వరకు విద్యార్థుల ఈ ప్రతిధ్వని మరింత బిగ్గరగా వినిపిస్తూనే ఉంటుంది"

### ఎంపీఎస్సీపై తీవ్ర వ్యాఖ్యలు

మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్సీ) వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థ విషయంలోనూ రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎంపీఎస్సీని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంపీఎస్సీ నిర్వహించే పరీక్షలను ఆశ్రయించే అభ్యర్థులకు ఆ సంస్థపై నమ్మకం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదేనని ఆయన అన్నారు. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వం అణచివేయడం లేదా నిర్లక్ష్యం చేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఉన్న నియామక పరీక్షల విధానంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. పరీక్షా విధానాన్ని మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విశ్వసనీయంగా మార్చేందుకు అవసరమైన చర్యలను ఈ కమిటీ సూచించనుంది. ప్రశ్నపత్రాల తయారీ, వాటి పరిశీలన, ప్రశ్నపత్రాల గోప్యత, సురక్షిత నిర్వహణ వంటి అంశాలను కమిటీ పరిశీలించనుంది. అలాగే పరీక్షా కేంద్రాల నిర్వహణ, భద్రత, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, అవకతవకల నివారణ వంటి అంశాలపైనా దృష్టి పెట్టనుంది.

### ఫిర్యాదుల పరిష్కారంపైనా దృష్టి

పరీక్షల నిర్వహణలో వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం ఎలా ఉండాలి? అభ్యర్థుల ఫిర్యాదులను వేగంగా ఎలా పరిష్కరించాలి? పరీక్ష రాసే అభ్యర్థులకు మెరుగైన అనుభవం కల్పించేందుకు ఎలాంటి మార్పులు చేయాలి? అనే అంశాలను కూడా కమిటీ పరిశీలించనుంది. మహారాష్ట్రలో గిరిజన విద్యార్థులు, ఉద్యోగార్థులు పలు సమస్యలపై ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హాస్టల్ పరిస్థితులు, విద్యార్థుల భద్రత, పరీక్ష పత్రాల లీకేజీలు వంటి అంశాలపై నిరసనలు జరిగాయి. విద్యార్థులు, ఉద్యోగార్థుల కీలక డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి, పరీక్షల సంస్కరణల కోసం కమిటీని ఏర్పాటు చేసింది.

# ఉభయసభల్లో ఎండగట్టాలి

-మొదటిపేజీ తరువాయి

కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని ఆదేశించారు. సమావేశంలో తన గురించి ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తారని, పట్టించుకోకూడదని పేర్కొన్నారు.

**అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారు**

తమ ప్రభుత్వం పోవడం ఖాయమని కాంగ్రెస్ నేతలకు అర్థమైందన్న కేసీఆర్, అందువల్లనే అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాకే సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని, అలాంటి వారితో చర్చలకు అసెంబ్లీకి రావాలా అని నిలదీశారు. తన చావు కోరుతూ పదేపదే స్పీచ్‌లు ఇస్తున్నారని, అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని, శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలని, స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలు ఎండగట్టాలని, ఉభయసభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆదేశించారు. అసెంబ్లీలో ప్రజల అజెండానే బీఆర్ఎస్ అజెండాగా ఉండాలని స్పష్టం చేశారు.

**సర్కారుపై సత్తా చూపాలి**

సీఎంతో పాటు కాంగ్రెస్ విధానాలు, పనితీరును ఎండగట్టాలని కేసీఆర్ ఆదేశించారు. భూదందాలు, భూమాఫియా కొనసాగుతోందని, భూములను నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు? ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్కారు వైఖరిని అసెంబ్లీ సమావేశాల్లో నిలదీయాలని, కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ తెలంగాణకు చేసింది, చేస్తోంది శూన్యమని విమర్శించారు. దిల్లీలో జెన్ జీ ఆందోళన ప్రభావం బీజేపీపై పడిందని, అధిగమించేందుకు నియోజకవర్గాల పునర్విభజన చేస్తారన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ పోరాడితే ప్రభుత్వం డిఫెన్స్‌లో పడేలా ఉండాలన్నారు. మండలిలో మెజార్టీ ఉందని, సర్కారుపై సత్తా చూపాలని, తిట్లనే నమ్ముకునే వారుండే సభకు వెళ్లనక్కర్లేదని చాలా మంది చెప్పారని కేసీఆర్? వెల్లడించారు.

**అవిశ్వాస తీర్మానానికి వెనకాడం**

ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్న హరీశ్‌రావు కాళేశ్వరంపై శాసనసభలో మాట్లాడాలని




నిర్ణయించుకున్నామని తెలిపారు. కాళేశ్వరం, రంగారెడ్డి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ ప్రత్యక్ష కార్యాచరణ ఉంటుందని, త్వరలో లక్షలాది మందితో కేసీఆర్ ప్రత్యక్ష కార్యాచరణ చేస్తారని పేర్కొన్నారు. అన్ని విషయాల్లో విఫలమైనవారే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బూతులు తిడుతున్న సభకు కేసీఆర్ రానక్కర్లేదని తామంతా చెప్పామని, తగిన సమయం ఇవ్వకపోతే స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి వెనకాడమని హెచ్చరించారు. నెలపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో డిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను అడుగుతామని, కాంగ్రెస్ పార్టీ ద్రోహాలు, 22ఏ అంశంపై అసెంబ్లీలో నిలదీస్తామని పేర్కొన్నారు.

**త్వరలో పాదయాత్ర చేస్తా**

కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన అని చెప్పారు. కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయని అర్థమైపోయిందని, అందుకే ఆ పార్టీ నేతలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని చెప్పారు.

"త్వరలో పాదయాత్ర చేస్తాను. నేను అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో మాట్లాడాలి. స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి. ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆ విషయం అసెంబ్లీలో చెప్పే బాధ్యత ప్రతిపక్ష ఎమ్మెల్యే లుగా తీసుకోవాలి. ఉభయ సభలలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. పాలన చేతగాక బూతులు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు.

**ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దాం**

త్వరలో లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలు ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దామని కేసీఆర్ చెప్పారు. "ఆ బూతుల వీరుడు చర్చలకు అసెంబ్లీకి రమ్మంటున్నారు.. అవసరమా..? నా చావు కోరుతూ పదేపదే స్పీచులు.. అసెంబ్లీకి రావాలని ధర్నాలు. ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. అసెంబ్లీలో ప్రజల అజండానే బీఆర్ఎస్ అజెడాగా ఉండాలి. రేవంత్ రెడ్డి బయట, అసెంబ్లీలో చిల్లర బూతు మాటలు మాటాడుతు న్నాడు. పాలన చాతకాకే రేవంత్ బూతుపురాణం. కాంగ్రెస్ ది థర్డ్ క్లాస్ పాలన" అని కేసీఆర్ చెప్పారు. కాగా, సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఏయే అంశాలపై ప్రశ్నించాలన్న అంశాలపై కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ హామీలు, పెండింగ్ పథకాలు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అసెంబ్లీలో నిలదీసే అవకాశం ఉంది" అని కేసీఆర్ అన్నారు.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్

# మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి ఉమ్మడి పాస్

హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి ఉమ్మడి పాస్?ను వెంటనే ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా నెలవారీ, రోజువారీ పాస్ లను జారీ చేయడానికి ఏర్పాట్లు చేయాలని మెట్రో, ఆర్టీసీ అధికారులకు స్పష్టం చేశారు. బేగంపేట్ మెట్రో రైల్ భవన్?లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇవాళ హెచ్ఎంఆర్ఎల్, టీజీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.




**విస్తరణ పనులు వేగవంతం చేయాలి**

హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు ఎండీ అజిత్ రెడ్డి, జాయింట్ ఎండీ శివేంద్ర ప్రతాప్ ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో మొదటి, రెండవ దశల్లో చేపట్టిన వివిధ చర్యలను సీఎస్?కు వివరించారు. పాతనగరంలో (ఓల్డ్ సిటీ) 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ కోసం రోడ్ విస్తరణ పనుల తాజా స్థితిగతులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. జనరల్ కన్సల్టెన్సీ నియామకానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రస్తుత స్థితిని అధికారులు వివరించారు. విస్తరణ పనులు వేగవంతం చేయాలని, త్వరితగతిన మెట్రో పనులు ప్రారంభం కావాలని సీఎస్ ఆదేశించారు.

**వెంటనే పాస్‌ల విధానాన్ని అమలు చేయాలి**

అనంతరం సీఎస్ సంజయ్ జాజు బేగంపేట్ నుంచి పారడైజ్ వరకు మెట్రో రైల్?లో ప్రయాణించారు. ఆయనతో పాటు ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి కూడా ప్రయాణం చేశారు. స్టేషన్లలో వాణిజ్య సముదాయాలను, పార్కింగ్ స్థలాలను ఆయన పరిశీలించి, వాటిని మరింత అభివృద్ధి చేయడానికి తగు సూచనలు చేశారు. ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించారు. మెట్రో ఆర్టీసీ ప్రయాణీకులకు ఉమ్మడి పాస్ జారీ చేయడానికి సాంకేతికపరంగా సిద్ధంగా ఉన్నామని ఆదేశించిన తక్షణమే అమలు చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎల్ అండ్ టీ, హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ఉమ్మడి చార్జీలను త్వరితగతిన ఖరారు చేసి వెంటనే పాస్?ల విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.

**ఎలివేటెడ్ కారిడార్లను పరిశీలించిన సీఎస్**

ప్యారడైజ్ జంక్షన్ వద్ద ఉన్న ఎలివేటెడ్ కారిడార్, ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎస్‌హెచ్-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లు అందుబాటులోకి వస్తే ప్యారడైజ్, సికింద్రాబాద్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ తదితర ప్రాంతాల మధ్య రవాణా కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని సంజయ్ జాజు పేర్కొన్నారు. ఉత్తర హైదరాబాద్ ప్రాంతం నుంచి ఓఆర్ఆర్?కు వేగవంతమైన అనుసంధానం ఏర్పడటంతో పాటు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఈ కారిడార్లు దోహదపడతాయన్నారు. ప్యారడైజ్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్లను సీఎస్ పరిశీలించారు. సర్ఫరాజ్ అహ్మద్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రతిపాదిత కారిడార్ల అలైన్‌మెంట్, కనెక్టివిటీ, భూసేకరణ, మౌలిక వసతుల అవసరాలను ఆయన పరిశీలించారు.

**కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలి**

ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫార్మ్ రోడ్ వరకు ఎన్‌హెచ్-44పై, ప్యారడైజ్ నుంచి బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ మీదుగా ఓ.ఆర్.ఆర్ జంక్షన్ వరకు ఎస్‌హెచ్-1 (రాజీవ్ రహదారి)పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్‌లకు సంబంధించిన ప్రణాళికలను అధికారులు సంజయ్ జాజుకు వివరించారు. ప్రత్యేకించి సికింద్రాబాద్--బొల్లారం-శామీర్‌పేట్ మార్గంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కారిడార్‌లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సీఎస్ అధికారులకు స్పష్టం చేశారు.

ఈ కారిడార్లతో ప్యారడైజ్, బొల్లారం, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, శామీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, ప్రయాణ సమయాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రాజెక్టు అమలులో భూసేకరణ, యుటిలిటీల మార్పిడి, వివిధ శాఖల మధ్య సమన్వయం, అవసరమైన అనుమతులు తదితర అంశాలను వేగంగా పరిష్కరించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్లతో పాటు మెట్రో రైలు, ప్రధాన రహదారులు, ఓఆర్ఆర్ మధ్య మెరుగైన అనుసంధానం ఏర్పడేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు.

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వాడీవేడిగా అసెంబ్లీ

-మొదటిపేజీ తరువాయి

సిద్ధమవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చేందుకు చర్చకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, హామీల అమలు, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. దీంతో రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం ఉందని అధికారం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కొత్త బిల్లుల ఆమోదం**

ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉండే అవకాశం ఉంది.

**అధికారులకు ఆదేశాలు జారీ**

అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

-మొదటిపేజీ తరువాయి

భగవాన్ మహావీరుడి సందేశమైన 'పరస్పరోపగ్రహో జీవానామ్' అనే సూక్తికున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. 'జీవులన్నీ పరస్పర మద్దతు, సహకారంతో ముడిపడి ఉంటాయి' అని దీని అర్థమని, ఈ సూక్తిని స్థూపంపై చెక్కారని తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో హింస, ఘర్షణలు కొనసాగుతున్న తరుణంలో పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం అనే సందేశం ఎంతో అవసరమని ఆయన నొక్కిచెప్పారు.

భారత్ ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించిందని, కశ్మీర్‌లో హింసకు ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అహింస అనేది బలహీనత కాదని, అదొక గొప్ప బలమని అన్నారు. అహింసా స్థూపం ఏర్పాటుకు చొరవ తీసుకోవడం ద్వారా 'నారీశక్తి' స్ఫూర్తిని, మహిళా నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ఇది ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జైన సమాజ మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలే అభివృద్ధికి చోదకశక్తిగా నిలుస్తున్నారని, శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీశక్తి వందన్ అధినియమ్' ఇందుకు నిదర్శనమని తెలిపారు. హైదరాబాద్ విభిన్న సంస్కృతులకు నిలయమని, నగరం సాధిస్తున్న ప్రగతి వెనుక ఈ వైవిధ్యమే కీలక శక్తిగా ఉందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మహానగర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో జైన, బ్రాహ్మణ, మహేశ్వరి వంటి వర్గాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధితో పాటు వారసత్వం) అనే స్ఫూర్తితో 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో హైదరాబాద్ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న స్వార్థ శక్తులను ఓడించడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేటి యువత (జెన్-జీ) సాంకేతికతతో ప్రపంచాన్ని జయించాలని, అదే సమయంలో భారతీయ సాంస్కృతిక విలువలను ఎన్నడూ విస్మరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కె. విశ్వేశ్వర్ రెడ్డి, జైన సమాజ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు

## రోడ్లపైనే పోతున్న ప్రాణాలు

## కోర్టు ఆదేశాలు పాటించని మున్సిపల్ యంత్రాంగం

ఫుట్‌పాత్‌లు, రోడ్లపై నుంచి ఆక్రమణలను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు మున్సిపల్ అధికారులను గతంలోనే ఆదేశించింది. కేవలం ఆక్రమణలను కూల్చివేయడమే కాకుండా, తిరిగి ఆక్రమణలు జరగకుండా గ్రిల్స్ ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌లను పునరుద్ధరించాలని




న్యాయమూర్తులు తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అయినా మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది. కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పుడు హడావిడిగా చర్యలు చేపట్టడం, తర్వాత ఆ ప్రయత్నాన్ని విరమించడం అధికారులకు అలవాటుగా మారింది. దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ ఏమిటంటే, మూడు నెలల క్రితం జీహెచ్?ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ కార్పొరేషన్లు ప్రారంభించిన ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గత నెల రోజులుగా నిలిచిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 13, మే 4, జూన్ 23 తేదీలలో ఫుట్‌పాత్ ఆక్రమణల విషయంలో కోర్టు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. తమ ఆదేశాలు అమలు కాలేదని అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

**తిరిగి పుట్టుకొస్తున్న ఆక్రమణలు :**

ఖైరతాబాద్‌లోని షాదాన్ కాలేజీ, చింతల్ బస్తీ మధ్య రోడ్డు ఆక్రమణలను తొలగించి, రోడ్డు అంచుల వరకు సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్డును నిర్మించినప్పటికీ, క్రమంగా ఆక్రమణలు మళ్లీ కనిపించడం మొదలయ్యాయి.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రెజిమెంటల్ బజార్ ప్రాంతాలలో, జీహెచ్?ఎంసీ అధికారులు ఆక్రమణలను తొలగించిన కొద్ది రోజులకే వాణిజ్య కార్యకలాపాలు మళ్లీ మొదలయ్యాయి. గాంధీ హాస్పిటల్, కాచిగూడ క్రాస్‌రోడ్స్, సుల్తాన్ బజార్ రోడ్డు, పాతబస్తీలోని చార్మినార్, పత్తర్‌గట్టి, చెట్టా బజార్ రోడ్ల వంటి ప్రాంతాలలో గతంలో తొలగించిన దుకాణాలు మళ్లీ వెలిశాయి.

**రూ.వేలల్లో ఫీజుల వసూలు :**

అల్వాల్ సర్కిల్ డైరీ ఫామ్ రోడ్‌లోని డీ-మార్ట్ జంక్షన్ వద్ద, రోడ్డుపై చిన్న స్టాల్ ఏర్పాటు చేయడానికి రూ.25,000 చెల్లించాల్సి ఉంటుంది. మొబైల్ కిచెన్ వాహనాన్ని పార్క్ చేయడానికి రూ.30,000 ఖర్చవుతుంది. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అద్దెగా రూ.50,000 వసూలు చేస్తున్నారు.

మణికొండ, నార్సింగి, పుప్పాల్‌గూడ వంటి ప్రాంతాలలో దుకాణదారులు రోడ్డు స్థలాన్ని అద్దెకు ఇస్తున్నారు. టీ స్టాల్స్, పాన్ షాపులు లేదా తోపుడు బండ్ల కోసం రూ.15,000 అద్దె వసూలు చేస్తుండగా, మొబైల్ క్యాంటీన్లకు రూ.30,000 అద్దె విధిస్తున్నారు.

అమీర్‌పేటలో ఫుట్‌పాత్ స్థలం ధర ఎక్కువ. అక్కడ టిఫిన్ షాపులు, టీ స్టాల్స్ లేదా పాన్ షాపులను ఏర్పాటు చేయడానికి నెలకు రూ.30,000 అద్దె వసూలు చేస్తున్నారు.

**పాదాచారులకు ప్రమాదం**


రోడ్ల ఆక్రమణల కారణంగా, పాదాచారులు ప్రధాన రహదారిపై నడవాల్సి వస్తోంది. దీనివల్ల వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కొందరు అధికారులు నెలవారీ లంచాలు తీసుకుంటూ ఈ ఆక్రమణలకు సహకరిస్తున్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలో రాజకీయ జోక్యం కూడా ఉంది. పేదలకు జీవనోపాధి కల్పిస్తున్నామనే ముసుగులో స్థానిక నాయకులు ఫుట్‌పాత్ స్థలాలను అద్దెకు ఇస్తుంటారు.

## సంపాదకీయం

# హిందువుల ఐక్యతే వీహెచ్‌పీ లక్ష్యం

హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలనే మహోన్నత సంకల్పంతో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆవిర్భవించింది. శ్రీకృష్ణ జన్మాష్టమి పవిత్ర పర్వదినంతో ముడిపడి ఉన్న విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి హిందువులోనూ ధర్మచైతన్యాన్ని మేల్కొలిపే సందర్భం. ధర్మం కోసం నిలబడటం, సమాజాన్ని సంఘటితం చేయడం, బలహీనులకు అండగా నిలవడం, సత్యాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అనే స్ఫూర్తిని ఈ ఆవిర్భావ దినోత్సవం మనకు గుర్తుచేస్తున్నది. 1964లో ముంబైలో సాధుసంతులు, ధార్మిక పెద్దలు, సామాజిక నాయకులు కలిసి విశ్వహిందూ పరిషత్‌కు పురుడుపోశారు. భిన్నమైన మతాలు, పీఠాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక సంస్థలు, సాధుసంతులను ఒకే వేదికపైకి తీసుకురావడం వెనుక ఉన్న ఆలోచన అత్యంత విశాలమైనది. దేశంలోని హిందువులందరినీ ఒకే సంప్రదాయంలోకి తీసుకురావడం కాదు.. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ 'మనమంతా హిందూ సమాజానికి చెందినవారమే' అనే ఆత్మీయ భావనను బలపరచడం విశ్వహిందూ పరిషత్ ప్రధాన లక్ష్యం. సాధుసంతుల మార్గదర్శకత్వం, సమాజంలోని వివిధ వర్గాల సహకారం, కార్యకర్తల అంకితభావంతో వీహెచ్‌పీ తన ప్రస్థానాన్ని విస్తరించుకుంటూ వస్తోంది. హిందూ సమాజ చైతన్య ప్రస్థానంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమం ముఖ్యమైన ఘట్టం. శ్రీరామ జన్మభూమిలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మించాలనే ఆకాంక్షను దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖపాత్ర పోషించింది. దీర్ఘకాలిక న్యాయ, సామాజిక, ప్రజా ప్రక్రియల అనంతరం అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం సాకారం కావడం కోట్లాది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. విశ్వహిందూ పరిషత్ దశాబ్దాలుగా సేవ, సంస్కారం, సమరసత, ధర్మజాగరణ, గోరక్షణ, దేవాలయ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక రంగాల్లో పనిచేస్తోంది. సమాజంలో అవసరమైన వర్గాలకు విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు అందించడం, గిరిజన మారుమూల ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వీహెచ్‌పీ ప్రధాన బాధ్యత. విపత్తుల సమయంలో బాధితులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా పరిషత్ సేవా భావాన్ని ముందుకు తీసుకెళ్తోంది. హిందూ సమాజంలో ఏ వర్గం వెనుకబడినా అది మొత్తం సమాజం వెనుకబడినట్లేననే భావనతో సామాజిక సమరసతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. కుల, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి హిందువూ పరస్పరం సోదరభావంతో మెలగాలి. ఇదే సనాతన ధర్మం మనకు నేర్పే మానవీయ విలువ. నేడు హిందువులు ప్రపంచంలోని అనేక దేశాల్లో నివసిస్తున్నారు. విదేశాల్లో జన్మించిన హిందూ యువతరానికి భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, పండుగలు, సంప్రదాయాలు, దేవాలయాలు, ధార్మిక వారసత్వం గురించి అవగాహన కల్పించడం ఒక ముఖ్యమైన బాధ్యత. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజాన్ని అనుసంధానించే వేదికగా విశ్వహిందూ పరిషత్ పాత్ర మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటోంది. 'ప్రపంచంలో ఎక్కడ హిందువు ఉన్నా.. అతని సాంస్కృతిక మూలాలు భారతీయ సనాతన సంప్రదాయంతో అనుసంధానమై ఉండాలి' అనే భావనను బలపరచడం అవసరం. భారత భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, చరిత్ర, కుటుంబ విలువలు, దేశభక్తి, సేవాభావం, ధర్మబద్ధమైన జీవన విధానం గురించి కూడా యువత తెలుసుకోవాలి. ధర్మం అంటే కేవలం దేవాలయానికి వెళ్లడం లేదా పూజలు చేయడం మాత్రమే కాదు. ధర్మం అంటే సత్యం, న్యాయం, కర్తవ్యం, సేవ, త్యాగం, పరస్పర గౌరవం, సమాజం పట్ల బాధ్యత. ఈ విశాలమైన ధర్మ భావనను యువతలో పెంపొందించడమే నేటి అవసరం. హిందూ సమాజంలోని ప్రతి కుటుంబం ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి గ్రామంలో ధర్మచైతన్యం పెరగాలి. ప్రతి యువకుడిలో సేవాభావం పెంపొందాలి. ప్రతి కుటుంబంలో సంస్కారం బలపడాలి. ప్రతి హిందువు మరో హిందువును తన సోదరుడిగా భావించే పరిస్థితి ఏర్పడాలి. శ్రీకృష్ణుడు గీతలో చేసిన కర్తవ్యబోధనే మనకు మార్గదర్శకం. ధర్మం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి, సమాజ సేవలో పాల్గొనే ప్రతి కార్యకర్త, సంస్కృతి పరిరక్షణకు కృషి చేసే ప్రతి కుటుంబం... హిందూ సమాజ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది. ఈ పవిత్ర శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా, విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "హిందవః సోదరాః సర్వే" (హిందువులందరూ సోదరులే) అనే భావంతో హిందూ సమాజం మరింత సంఘటితం కావాలని, సనాతన ధర్మం శాశ్వత విలువలను ప్రపంచానికి మరింత బలంగా చాటాలని మనమందరం సంకల్పిద్దాం.

# వాతావరణ మార్పుతో జీవన విధ్వంసం



వాతావరణ మార్పులు, ప్రతికూల ప్రభావాలు ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాణాంతకంగా కరిగిపోతున్న హిమాలయ హిమానీనదాల నుంచి కేరళలోని పశ్చిమ కనుమల్లో కొండచరియలు విరిగిపడుతున్న ఘటనల వరకు చూస్తూనే ఉన్నాం. మరోవైపు ప్రజలు వినియోగిస్తున్న వివిధ పరికరాల ద్వారా వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా సామాన్య కుటుంబాలతో పోల్చితే, సంపన్న కుటుంబాలే కర్బన ఉద్గారాలను ఏడు రెట్లు ఎక్కువ విడుదల చేస్తున్నాయని అధ్యయనాలు చెప్తున్నాయి. ఫలితంగా సమాజంలోని అందరి జీవితాలను దెబ్బతీస్తున్నాయి. అధికంగా కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్న సంపన్న కుటుంబాలు తమ జీవనశైలిని మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది.పర్యావరణ ఉత్పత్తులు వాడండి భూమి నుంచి బయటకు వెళ్లాల్సిన వేడికి ఆటంకం ఏర్పడటం ద్వారా భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత పెరుగడాన్ని భూతాపం (గ్లోబల్ వార్మింగ్) అంటారు. బొగ్గు మండించడం ద్వారా ఉత్పత్తయ్యే కర్బన ఉద్గారాలు, అడవుల నరికివేతతో ఏర్పడే గ్రీన్‌హౌస్ వాయువులు భూమి నుంచి బయటకు వెళ్లాల్సిన వేడికి ఆటంకం కలిగిస్తుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ (ఐపీసీసీ) శాస్త్రవేత్తలు, నిపుణుల అధ్యయనంలో కీలక విషయాలను గుర్తించారు. వందేండ్లలో భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్ పెరిగిందని నిర్ధారించారు. ఇందులో 1.07 సెల్సియస్ ఉష్ణోగ్రత పెరుగుదలకు మనుషుల కార్యకలాపాలే కారణమని అంచనావేశారు.వాతావరణ సమాచారం సేకరించండి ముఖ్యంగా 1970 తర్వాత ఉష్ణోగ్రతల పెరుగుదల రేటు మరింత వేగవంతమైందని గుర్తించారు. వాతావరణ మార్పుతో సముద్ర మట్టంతోపాటు సముద్ర ఉపరితల, పెద్ద సరస్సుల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భారీ వర్షపాతం కారణంగా వరదలు సంభవిస్తున్నాయి. కరువు పరిస్థితులు తీవ్రమై పంటలు ఎండిపోతున్నాయి. పర్యావరణ వ్యవస్థల్లో ప్రతికూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల హిమాలయాల్లో హిమానీనదాల క్షీణత తీవ్రం కావడమే ఇందుకు నిదర్శనం. భూతాపంతో పెనుతుఫాన్‌లు అంతకంతకూ ఎక్కువగా, అధిక తీవ్రతతో సంభవిస్తుంటాయి. వేడి గాలులు తరచుగా, ఎక్కువ తీవ్రతతో వీచడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవ ఆరోగ్యం మీద ప్రభావం చూపుతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థ వేగంగా అస్థిరమవుతున్నది. హిమానీనదాల క్షీణతతో కోట్లాది మంది జీవనోపాధికి, నీటి భద్రతకు ముప్పు సంభవించే ప్రమాదం పొంచి ఉన్నది. హిమాలయాల్లో ఉద్భవించే ప్రధానమైన సింధు, గంగా, బ్రహ్మపుత్ర నదుల ప్రవాహంలో తీవ్ర హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. నదీ ప్రవాహాల్లోని అస్థిరతల వల్ల వ్యవసాయం, తాగునీటి సరఫరాపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. పర్వతాలు, మైదాన ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదంలోకి నెడుతున్నది. ఈ నేపథ్యంలోనే నదులను అనుసంధానం చేసే కార్యక్రమాలను కూడా చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉన్నది. గ్లోబల్ క్లైమేట్ రిస్క్ ఇండెక్స్-2021 ప్రకారం వాతావరణ మార్పుల వల్ల అత్యధికంగా ప్రభావితమవుతున్న ప్రపంచంలోని టాప్ 10 దేశాల్లో భారత్ కూడా ఒకటి. మరోవైపు లండన్‌కు చెందిన అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ 2021 జూన్‌లో 'ది కాస్ట్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ ఇన్ ఇండియా' పేరుతో విడుదల చేసిన నివేదిక కూడా సంచలన అంశాలను బయటపెట్టింది. వాతావరణ మార్పుల కారణంగా 2100 నాటికి భారత్ ఏటా జీడీపీలో 3 నుంచి 10 శాతం వరకు కోల్పోయే ప్రమాదం ఉన్నదని స్పష్టంచేసింది. 2040 నాటికి పేదరిక రేటు 3.5 శాతం పెరుగవచ్చని పేర్కొన్నది. వాతావరణ మార్పుల కారణంగా సంభవించే ప్రమాదాలతో ఖర్చులు, సమాజంలో అసమానతలు, పేదరికం కూడా పెరుగుతాయని ఈ నివేదిక వివరించింది. జీవనశైలిలో వస్తున్న మార్పుల కారణంగా భారత్‌లో ఏటా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు నిరంతరం పెరుగుతున్నాయి.కెమిస్ట్రీ కోర్సులు నేర్చుకోండి

సమస్యను భిన్న కోణాల్లో పరిశీలించడానికి కార్బన్ ఫుట్‌ప్రింట్ విధానం ఒక మార్గంగా పనికొస్తుంది. కార్బన్ ఫుట్‌ప్రింట్ అంటే ఒక వ్యక్తి, సమాజం, కార్యక్రమం, సంస్థ, సేవ లేదా ఉత్పత్తి కారణంగా వెలువడే మొత్తం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు. ఇందులో కార్బన్ డయాక్సైడ్, మీథేన్ కూడా ఉన్నాయి. ఇక కార్బన్ డయాక్సైడ్‌ను అత్యధికంగా విడుదల చేసే పది దేశాలు ఇవి. చైనా (9.3 జిగా టన్నులు-జీటీ), అమెరికా (4.8), భారత్ (2.2), రష్యా (1.5), జపాన్ (1.1), జర్మనీ (0.7), దక్షిణ కొరియా (0.6), ఇరాన్ (0.6), కెనడా (0.5). అయితే, తలసరి ఉద్గారాలను పరిశీలిస్తే భారత్ ప్రపంచ సగటు కంటే చాలా దిగువన ఉన్నది.
ప్రపంచవ్యాప్తంగా వెలువడే మొత్తం ఉద్గారాల్లో భారత్ వాటా 7.1 శాతం కాగా, భారత్‌లో తలసరి ఉద్గారాలు సుమారు 2.47 టన్నులుగా ఉన్నది. ఇది ప్రపంచ తలసరి సగటు 6.45తో పోలిస్తే చాలా తక్కువ. ఇక్కడ కూడా అభివృద్ధి చెందిన దేశాలకు, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నది. రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యుమానిటీ అండ్ నేచర్ ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, భారత్‌లో అధికంగా ఖర్చు చేసే సంపన్న కుటుంబాలు, దిగువ స్థాయి కుటుంబాల కంటే దాదాపు ఏడు రెట్లు ఎక్కువగా కార్బన్ ఉద్గారాలను విడుదల చేస్తున్నాయి. దేశంలోని వివిధ సామాజిక-ఆర్థిక వర్గాల్లో అత్యధిక ఉద్గారాలకు కారణమవుతున్న వ్యయాల్లో ఆహారం, విద్యుత్తు రెండు ప్రధాన రంగాలని అధ్యయనం గుర్తించింది.
వాతావరణ మార్పులకు తక్కువ కారణం అయినప్పటికీ సామాన్యులు ఎక్కువగా నష్టపోతున్నారు. అందువల్ల, ప్రస్తుత ప్రపంచంలో భూతాపాన్ని ఎదుర్కొనేందుకు సుస్థిరమైన పరిష్కారాలు అత్యంత కీలకం. వాతావరణ మార్పులతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడకుండా రెండు విధానాలను అనుసరించాల్సిన అవసరమున్నది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను, వాతావరణ మార్పుల పరిణామాల వల్ల ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. సమస్య పరిష్కారానికి తగిన విధానాలను ప్రజలు నిత్య జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి.పర్యావరణ ఉత్పత్తులు వాడండి
అలాగే సమాజంలో ఆధునిక సాంకేతికత, సేవ లు, ఆర్థిక వృద్ధి, అభివృద్ధి ఒకవైపు ఉండగా, మరోవైపు పేదరికం, పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలు, సామాజిక వెలివేత, వనరుల క్షీణత సమస్యలు పీడిస్తున్నాయి. ఇది సమాజంలోని తీవ్రమై న వైరుధ్యానికి నిదర్శనం. కాబట్టి పరిష్కార మా ర్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, భాగస్వాములను చేసే విషయంలో ప్రభుత్వాలు, పార్టీలు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి.

# కొత్త రాహుల్, పాత కాంగ్రెస్!

పక్షం రోజుల క్రితం నేను పూణేలో ఉన్నాను. ఒక అసాధారణ దృశ్యం నా కళ్లను కమ్మివేసింది. ఎటుచూసినా ఒకే వ్యక్తి ముఖం. ఆ వ్యక్తి రాహుల్‌గాంధీ. భారతీయ జనతా పార్టీ పాలనలో ఉన్న ఒక రాష్ట్రంలో, అందునా కాంగ్రెస్ పునరుజ్జీవ సూచనలు ఏ మాత్రం కనిపించని మహారాష్ట్రలో దేశ ప్రతిపక్షనేతకు ఏమిటీ ప్రాధాన్యం?
యువ భారతీయులతో సంభాషించేందుకు రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఛాత్రోంజ్ కి గూంజ్' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 22న పూణేలో సభ జరిగిన సందర్భమది. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు భూమ్యాకాశాలను ఏకం చేసి రాహుల్ సభకు ప్రచారం కల్పించారు. జెన్ జీ తరం యువతులను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఆ సభలో రాహుల్ ఇలా అన్నారు: 'మీకు మీ తండ్రితో, సోదరుడితో, భర్తతో, కుమారుడితో అనుబంధం ఉండవచ్చు. అయితే మీరు వాళ్లకు చెందినవారు మాత్రమే కాదు. మీరు మీకు మాత్రమే చెందుతారు. మీపై పురుషుల పెత్తనాన్ని, నియంత్రణను ఎంతమాత్రం భరించవద్దు. పితృస్వామ్యం బంధనాలను బద్దలుగొట్టండి'. స్ఫూర్తిదాయక పిలుపు అది, సందేహం లేదు. రాహుల్ రాజకీయాలతో మీరు ఏకీభవించవచ్చు లేదా విభేదించవచ్చు. మీరు కాంగ్రెస్‌ను సమర్థించవచ్చు లేదా వ్యతిరేకించవచ్చు. అయితే ఒక ప్రధాన రాజకీయ పార్టీ వేదికపై పురుషాధిపత్యాన్ని బాహాటంగా విమర్శించడం బహుశా ఇదే మొదటిసారి. ఏమైనా ఇటీవల బహిరంగ సభలలో రాహుల్ ఉపన్యాసాల బాణీ మారిందనేది స్పష్టం. పూణేలో రాహుల్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా విన్న యువతులు, మహిళలే కాదు, మాధ్యమాల ద్వారా ఆ సందేశాన్ని తెలుసుకున్న ఇతర స్త్రీలు కూడా రాహుల్‌ను సమర్థించారు, అభినందించారు. అయితే ఒక ప్రశ్న: రాహుల్ పిలుపునకు ఉత్సాహంగా స్పందించిన నవతరం యువతులలో ఎంతమంది 2029 లోక్‌సభ లేదా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేయనున్నారు? కచ్చితంగా తెలియదు. ఎందుకంటే ప్రేక్షకులు, శ్రోతలు, వీక్షకులను ఆకట్టుకోవడం వేరు, ఎన్నికలలో విజయం సాధించడం వేరు. చాలా తేడా ఉంది. రాహుల్‌కు మహిళల మద్దతు పెరిగి ఉండవచ్చుగానీ... కాంగ్రెస్ పార్టీ పరిస్థితిలో మాత్రం మార్పులేదు. ఇప్పటికైతే ఆ మార్పు కనిపించడమే లేదు. అందుకు కారణమేమిటో చెబుతాను. పూణే తరువాత కొద్ది రోజులకు గోవా వెళ్లాను. ఇదీ బీజేపీ పాలనలో ఉన్న రాష్ట్రమే. వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే ఎన్నికలకు వెళ్లనున్నది. అయినా కూడా అక్కడ కాంగ్రెస్ వ్యవహారాలు ఎన్నికల సమర సన్నద్ధంగా లేవు. ప్రధాన ప్రత్యర్థిపై కంటే తనపై తానే అంతర్గతంగా పోరాడుకోవడంలో కాంగ్రెస్ నిమగ్నమై ఉంది. బీజేపీని ఓడించితీరాలనే లక్ష్యం కాంగ్రెస్‌కు దృఢంగా ఉంటే అందుకు ఒక విశాల రాజకీయ సంకీర్ణాన్ని నిర్మించడం అత్యవసరం. మరి కాంగ్రెస్ ఆ దిశగా ఆలోచిస్తున్నదా? లేదు. జాతీయస్థాయిలో ప్రతిపక్షాల సమైక్యత గురించి కాంగ్రెస్ విశేషంగా మాట్లాడుతోంది. అయితే ప్రతి రాష్ట్రంలోనూ సంస్థాగత ఐక్యత నెలకొల్పుకోవడానికి ఆ పార్టీ నానా ప్రయాసలుపడుతోంది. కర్ణాటకకు వెళదాం. కాంగ్రెస్ పాలనలో ఉన్న పెద్ద రాష్ట్రాలలో అదీ ఒకటి. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కార్యకర్తల బలం అమితం. ప్రజల మద్దతు కూడా బాగా ఉంది. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పార్టీకి కొత్త జవసత్వాలు సమకూర్చారు. అయితే ఆయన మంత్రి మండలిని చూడండి. 33 మందిలో ఒక్క మహిళ కూడా లేరు! రాహుల్‌గాంధీ పూణేలో యువతుల ముందు నిలబడి మహిళా సాధికారత, సమాన అవకాశాలు, పితృస్వామ్య నియంత్రణ వ్యవస్థలను బద్దలుకొట్టడం గురించి భావోద్వేగంతో మాట్లాడారు కదా. మరి కాంగ్రెస్ ప్రభుత్వాల పరిపాలనా పద్ధతుల్లో ఆ ఉదాత్త సందేశం ప్రతిబింబించకపోతే ఎలా? ఈ ఆచరణరాహిత్యమే కాంగ్రెస్‌కు అతిపెద్ద సమస్య. దేశాభ్యుదయం గురించి కాంగ్రెస్ నాయకులు సరైన విషయాలనే మాట్లాడుతున్నారు. అయితే ముఠాల కలహాలతో శిథిలమైన ఆ జాతీయ పార్టీ తన మాటలను చేతల్లో చూపించలేకపోతోంది. పంజాబ్‌కు వెళదాం. ఈ రాష్ట్రంలోనూ కొద్దినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ముఠాల కుమ్ములాటలు మరింతగా పెచ్చరిల్లుతున్నాయి. పంజాబ్‌లోనే కాదు, ప్రతి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ కథ అదే తీరులో ఉన్నది. ప్రత్యర్థి బీజేపీకి వ్యతిరేకంగా ప్రయోగించవలసిన రాజకీయ శక్తి సామర్థ్యాలు నాయకుల అంతర్గత కలహాలతో వ్యర్థమైపోతున్నాయి. కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాలలో కూడా పురుషుల ప్రాబల్యమే స్పష్టంగా కనిపిస్తున్నది. 2022లో ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో చేసిన వాగ్దానాలు ఏమిటో గుర్తుచేసుకోండి. యువ నాయకులకు మరింత ప్రాతినిధ్యం కల్పిస్తామన్న ఆ హామీ నెరవేరిందా? పార్టీ, దాని అనుబంధ సంఘాల పదవులలో యాభై ఏళ్ల వయసులోపు వారినే అత్యధికంగా నియమించేందుకు ఉదయ్‌పూర్‌లో నిర్ణయం తీసుకోలేదూ? ఈ నిర్ణయాన్ని అమలుపరిచారా? ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు మరింత కీలక భాగస్వామ్యం కల్పిస్తామని కూడా అక్కడ హామీపడ్డారు. ఈ వాగ్దానం ఏ మేరకు నెరవేరింది?
ఇది, ప్రజలకు కాంగ్రెస్ కనిపిస్తున్న తీరుకు సంబంధించిన ప్రశ్న కాదు. విశ్వసనీయతకు సంబంధించిన ప్రశ్న. అలనాటి భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే కాంగ్రెస్ వ్యవహారాలు ఇప్పటికీ నడుస్తున్నాయి. ఈనాటి భారతదేశం పూర్తిగా భిన్నమైనది. ఈ నవ రాజకీయ భారతదేశాన్ని విశ్వసించాలని యువ ఓటర్లకు చెప్పగలిగే నైతిక అర్హత కాంగ్రెస్‌కు ఉన్నదా? మోదీ--అమిత్ షాల నేతృత్వంలోని బీజేపీ ఇటీవలి దశాబ్దాలలోని ఎన్నికలలో అప్రతిహతంగా విజయాలు సాధిస్తున్న మహాశక్తిమంతమైన రాజకీయ వ్యవస్థ. కేవలం ప్రసంగాలతో ఆ వ్యవస్థను ఎదుర్కొని విజయం సాధించగలగడం కల్ల.
అయితే ఇక్కడ రాహుల్‌గాంధీకి కొంత ఘనత దక్కాలి. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన యువ భారతీయుల ఆవేదన, ఆందోళన, ఆకాంక్షల గురించి పదే పదే మాట్లాడుతున్నారు. యువత సమస్యల పట్ల సానుభూతి మాత్రమే కాదు, స్పష్టమైన అవగాహన కూడా ఆయన మాటల్లో వ్యక్తమవుతోంది. నిరుద్యోగం, అసమానతలు, సంపద కేంద్రీకరణ, పోటీ పరీక్షల ఒత్తిడి, కుంచించుకుపోతున్న ఉద్యోగ మార్కెట్... ఇత్యాది విషయాలలో సమాజంలో సర్వత్రా అసంతృప్తి ఉంది. ప్రధాన స్రవంతికి చెందిన మరే రాజకీయ నాయకుడి కంటే రాహులే ఆ అసంతృప్తిని ఎక్కువగా పట్టించుకుంటున్నారు. దానిని తొలగించేందుకు శ్రద్ధ చూపుతున్నారు. ఇది ప్రజలు గుర్తించిన వాస్తవం. మరి, యువ భారతీయులతో తాను మాట్లాడే విధానాన్ని రాహుల్ మార్చుకోగలిగినప్పుడు కాంగ్రెస్ తన పనితీరును ఎందుకు మార్చుకోలేకపోతోంది?

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ..

**మేడ్చల్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు,ఆటో డ్రైవర్లతో కలిసి మేడ్చల్‌లో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపట్టారు.బిఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 80ఆటోలతో మేడ్చల్,కిష్టాపూర్--పూడూర్ డివిజన్ల పరిధిలోని ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు1000 రోజులు గడుస్తున్నా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని,ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12 వేల జీవనభృతి అందిస్తామని,సామాజిక భద్రత కల్పిస్తామని హామీలు



ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు తుడుం గణేష్, నాయకులు సందీప్ గౌడ్,నాగరాజు, సుశాంత్ రెడ్డి,వెంకటేష్, రాజకుమార్,రఘుపతిరెడ్డి, శైలేందర్,మహేష్ తదితరులతో పాటు టీపీఎస్‌కేయూ ,వీశివసేన ఆటో యూనియన్ నాయకులు సత్యనారాయణ గౌడ్, రాజు,శ్రీధర్, శ్రీకాంత్,శ్రీనివాస్ గౌడ్,మహేష్,సాయి,శంకర్,సతీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.


## సూపర్‌బజార్‌ను ప్రైవేటుపరం చేయొద్దు..




**బెల్లంపల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** సింగరేణి కార్మికులు,ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సూపర్‌బజార్‌ను బడా వ్యాపారస్తులకు అప్పగించొద్దని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సూపర్‌బజార్‌ను సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలని కోరారు. నిర్వహణలో లోపాలు ఉంటే సరిదిద్దాలని,ప్రైవేటుపరం చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని అన్నారు.లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో టి.మని రామ్ సింగ్,టీఎన్‌టీయూసీ (ఎస్‌సీఎల్‌యూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అంబాల మహేందర్(ఎస్‌జీకేఎస్) సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఎం.పోచమల్లు ఏఐఎఫ్‌టీయూ శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి,గజ్జె దుర్గయ్య బెల్లంపల్లి పట్టణ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, మధునయ్య,రాజు ఏఐఎఫ్‌టీయూ రీజియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలి..

జర్నలిస్టుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు..



**నిజాంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)**రామయంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరుతూ నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో రామాయంపేట నియోజకవర్గంగా దానిని అప్పుడున్నటువంటి అధికారులు నాయకుల నిర్లక్ష్యం వల్ల మెదక్ లో కలపడం జరిగిందని డీల్మినేషన్ ద్వారా రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు.ఈ దీక్షకు అఖిలపక్ష నాయకులకు కూడా మద్దతు తెలుపాలన్నారు.ఈ దీక్షకు బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి,నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-సి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం..



**హైదరాబాద్,సెప్టెంబర్05(సూర్యరేఖ)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-సి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరిలోని ఎస్.డి.కన్వెన్షన్‌లో ఘనంగా టీచర్స్ డే వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-సి గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి,ఇమ్మీడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.ఇన్నారెడ్డి,ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. మండా సురేష్ కుమార్,సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ జి.శేఖర్ రెడ్డి,పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు సి.వెంకట్ నారాయణరెడ్డి,పి.సూర్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి,విలువల పెంపుదలకు మరియు సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలను గుర్తించి,వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ 320-సి పరిధిలోని 80లయన్స్ క్లబ్బుల తరఫున 100మందికి పైగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సేవాదళ్ ఆధ్వర్యంలో బి.రాధిక రెడ్డిని ప్రత్యేకంగా సత్కరించి,అవార్డును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎస్ లయన్ కళ్లెం మోహన్ రెడ్డి, డీసీటీ లయన్ ఎం.శ్రీనివాస్ రావు,డీసీసీ లయన్ గుడిగంటల రాములు,లయన్ నాగన్న,లయన్ ఏవీఆర్ దత్తు,ఎఫ్‌డబ్ల్యూసీ కోఆర్డినేటర్ లయన్ తుమ్మల హేమలత,లయన్ కృష్ణవేణి,అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సేవాదళ్ అధ్యక్షులు లయన్ చింతపల్లి ఫణిభూషణ్,ప్రధాన కార్యదర్శి లయన్ తుమ్మల నాగేంద్రప్రసాద్,కోశాధికారి లయన్ నమ్ముల రమేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్






**బీరప్పగడ్డ,సెప్టెంబర్06(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్‌లోని కళ్యాణ్‌పురి కమ్యూనిటీ హాల్‌లో కిక్కర్స్ టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆయన బెల్టులను అందజేశారు.అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...పిల్లలకు చదువుతో పాటు ఏదో ఒక శారీరక క్రీడ లేదా ఫిజికల్ యాక్టివిటీలో శిక్షణ ఇప్పించడం ద్వారా వారి శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.ప్రతి తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు,మార్షల్ ఆర్ట్స్ వంటి కార్యక్రమాల్లో ప్రోత్సహించాలని సూచించారు.కిక్కర్స్ టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచే పిల్లలు ఇంటర్‌స్టేట్,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైతే వారికి తనవంతుగా స్పాన్సర్‌షిప్ అందిస్తానని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హామీ ఇచ్చారు.ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళ్యాణ్‌పురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వికాస్,ప్రధాన కార్యదర్శి గణేష్,అసోసియేషన్ సభ్యులు,కిక్కర్స్ టైక్వాండో క్లబ్ నిర్వాహకులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు చాటుతూ భక్తి భావంతో భజన,కీర్తనల పోటీలు..

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** కార్వాన్ లోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలోని కళ వేదికపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మరియు భజనభారతి సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భారీ ఎత్తున భజన పోటీలను ఎంతో ఉత్సాహంగా,భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిదని భజన భారతి సభ్యులు పేర్కొన్నారు.ఈ భజన పోటీల్లో మొత్తం నాలుగు కేటగిరీలలో భజన పాటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పోటీల కార్యక్రమంలో కర్వాన్,జియాగూడ, తాళ్లగడ్డ,సబ్జిమండి ప్రాంతాల నుంచి దాదాపు 400 మంది వరకు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కుల్సుంపురా అసిస్టెంట్ కమిష్నర్ పోలీస్ తిరుపతి,అతిధులుగా కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాములు పాల్గొని పోటీదారులను ప్రోత్సహించారు.ఈ భజన కార్యక్రమంలో గణపతి బప్పా మోరియా అంటూ సాంప్రదాయ భజనలు,కీర్తనలు,భారతీయ సంస్కృతిని యువతకు మరియు సమాజానికి భక్తి మార్గాన్ని చేరవేయడం దీని ప్రధాన ఉద్దేశంమని,ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన భజన బృందాలను ప్రోత్సహించాలనే తలంపుతో విజేతలను సన్మానించి, బహుమతులను ప్రధానం చేసారు.



## జీవామృతంతో ప్రకృతి వ్యవసాయం..

ఆరోగ్యకరమైన వరి సాగు..



**నిజాంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్నగారి రాజేశ్వర్‌రెడ్డి ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ జీవామృతాన్ని తయారు చేసి వరి సాగు చేస్తున్నారు.సుభాష్ పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ రసాయనిక క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండా పంటను సాగు చేస్తున్నారు.ఆవు మూత్రం,ఆవు పేడ,బెల్లం ,శెనగపిం డి, పుట్టమట్టి తదితర పదార్థాలతో జీవామృతాన్ని తయారు చేస్తున్నారు.ప్రస్తుతం మూడో దశ జీవామృతాన్ని పంటకు అందిస్తున్నట్లు రైతు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.జీవామృతం వినియోగిం చడం వల్ల భూమిలో సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి,నేలలోని పోషకాలు పంటలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అలాగే నేల గుల్లగా మారి సారవంతం పెరగడంతో పంటలు ఆరోగ్యంగా పెరిగి,రైతులకు అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు అవలంబించి సాగు ఖర్చులను తగ్గించుకోవాలని ఆయన సూచించారు.

## కవ్వాల్ టైగర్ జోన్ రద్దుకై మిన్నంటిన నిరసనలు..





**జన్నారం,సెప్టెంబర్05(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని కవ్వాల్ టైగర్ జోన్‌ను తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో అధికారికంగా తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ భూమచారి చేపట్టిన నిరసన దీక్ష ఆదివారానికి 15వ రోజుకు చేరుకుంది.టైగర్ జోన్ కారణంగా ఎదుర్కొంటున్న నిబంధనలు, ఆంక్షలతో విసిగిపోయిన స్థానిక ప్రజల నుండి ఈ ఆందోళనకు మద్దతు దినదిన ప్రవర్ధమానంగా పెరుగుతోంది. భూమచారి చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజలు,వ్యాపారులు ఏకమై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 9,బుధవారం జన్నారం మండలం వ్యాప్తంగా ఒక రోజు సంపూర్ణ బంద్‌కు పిలుపునిచ్చారు.

ప్రధాన అంశాలు..

కవ్వాల్‌ను టైగర్ జోన్ జాబితా నుండి తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి,?అటవీశాఖ విధించిన కఠిన నిబంధనల వల్ల స్థానిక గిరిజనులు,రైతులతో పాటు రవాణా రంగానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ఈ బంద్ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు,ప్రజా సంఘాలు,వర్తక-వ్యాపార ప్రముఖులు పూర్తి మద్దతు ప్రకటించారు.

## స్నేహశీలి అవార్డు గ్రహీతకు సన్మానం..



**నిజాంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)** వంజరి కుల బంధువుల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని స్నేహశీలి అవార్డు గ్రహీత ఎదుగని వెంకటేశం అన్నారు.ఈ సందర్భంగా రామాయంపేట వంజరి సంఘం పట్టణ అధ్యక్షుడు నవాత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అవార్డు గ్రహీత ఎదుగని వెంకటేశంను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్న వెంకటేశం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవలందించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వంజరి కుల సంఘం సభ్యులు, బంధువులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గొప్పది..

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..**

**కేంద్ర బొగ్గు,గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కవాడిగూడలోని టీజీవో హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను కేంద్ర బొగ్గు,గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ మధుబన్ కాలనీలోని కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ హెచ్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ బాబురావు,లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ...సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు.విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు,క్రమశిక్షణను అందిస్తూ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని కొనియాడారు.మానవ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు.విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని,తల్లిదండ్రులు సూచనలు పాటించాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు.అదేవిధంగా క్రమశిక్షణ,పట్టుదలతో చదివి విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.

## భీమారం మండల విశ్వబ్రాహ్మణ సంఘానికి నూతన కమిటీ..

**అధ్యక్షుడిగా బ్రహ్మశ్రీ పూసల రమేష్ చారి**

**ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ పూసల రాజేష్ చారి ఏకగ్రీవ ఎన్నిక..**

**చెన్నూర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)**అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి నాయకత్వంలో భీమారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా బ్రహ్మశ్రీ పూసల రమేష్ చారి (దాంపూర్),ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ పూసల రాజేష్ చారి (భీమారం)లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధి, కులవృత్తుల పరిరక్షణ, సంఘం ఐక్యత కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు.విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మండలంలోని పలువురు మేధావులు,సంఘ పెద్దలు సమావేశానికి హాజరై నూతన కమిటీకి తమ సహకారం అందించడం అభినందనీయమని తెలిపారు.నూతన కమిటీ తన పనితీరుతో సంఘాన్ని మరింత బలోపేతం చేసేలా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ రంగు నరేందర్ చారి,బ్రహ్మశ్రీ పూసల రుద్ర శర్మ,బ్రహ్మశ్రీ చెన్నోజు మనోహర్,బ్రహ్మశ్రీ తంగళ్లపెల్లి రమేష్,బ్రహ్మశ్రీ నూతి మధుశర్మ, బ్రహ్మశ్రీ నూతి రాంచందర్,బ్రహ్మశ్రీ నూతి శంకరయ్య,బ్రహ్మశ్రీ నాంపెల్లి రమేష్,బ్రహ్మశ్రీ తంగళ్లపెల్లి జనార్దన్, బ్రహ్మశ్రీ గనముక్కుల చందు,బ్రహ్మశ్రీ మేరడికొండ సమ్మయ్య,బ్రహ్మశ్రీ పాలిక రమేష్,బ్రహ్మశ్రీ తంగళ్లపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్ట్ నిజాముద్దీన్,రాజేష్,లకు ఘన సన్మానం..



**జన్నారం,సెప్టెంబర్06(సూర్యరేఖ)** జన్నారం మండల కేంద్రంలో లక్షెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నిజామోద్దీన్, ఉపాధ్యక్షులు ఎన్.రాజేష్,లు ఎన్నికయ్యారు.ఎన్నికైన సందర్భంగా రేండ్లగూడ సర్పంచ్ అల్లం రవి,మాజీ ఎంపిటిసి రియాజుద్దీన్,పెటీూక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి,విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షులు వేయికండ్ల రవి చారి,బంజారా సంఘం జిల్లా నాయకులు రాజునాయక్ తదితరులు సన్మానించారు

## పోలా రంగనాయకమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు..



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్05(సూర్యరేఖ)**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని ప్రేమ్ సాయికిషన్ అపార్ట్మెంట్ పార్క్ పక్కన అన్నపూర్ణ ఎంక్లేవ్ బీఎస్ ఎన్ఎల్ ఆఫీస్ సమీపంలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పోలా రంగనాయకమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ పోలా కోటేశ్వరరావు నేతృత్వంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో చీఫ్ గెస్ట్ గా చందానగర్ సీఐ శ్రీధర్ కుమార్, యాదవచారి పాల్గొని సుమారు 80మంది ఉత్తమ ఉపాధ్యాయులకు గౌరవప్రదంగా శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో చైర్మన్ పోలా కోటేశ్వరరావు,వాణి,శ్రీకాంత్,పురం ఆంజనేయులు,శివకుమార్ భవాని,మారం వెంకట్, పోలా రాములు,సుధాకర్,నాగమల్లేష్,భావణా, ఋషి,ప్రభాకర్,మాశెట్టి ముక్క,పృథ్వీ,లక్ష్మినర్సింహ, శైలజ,భవాని,సుచేత అశోక్,ఎంఈఓ బైసాని,వనజ శంకర్,అంతిరెడ్డి,ఆనంద్,జేఎన్ గుప్తా,తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ 1000రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన..

**420హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ ప్రజావాణిలో వినతిపత్రం..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నారు.ప్రభుత్వం ఏర్పడి 1000రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల్లో అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 10గంటలకు రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందని,అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు శీలం తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.హామీల అమలులో జాప్యం కారణంగా వివిధ వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని,అమలు చేయాల్సిన హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేయనున్నారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించనున్నారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు శీలం తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు స్థానిక సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి..




**నిజాంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)**మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ రాజేష్ ఆదేశాల మేరకు ఏఏ?ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ...రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లను వెంటనే చెల్లించాలని సూచించారు.ఈ తనిఖీలో కానిస్టేబుళ్లు నవీన్,హరీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జి జీవన్ సింగ్ అధ్యక్షతన కాంగ్రెస్ విఫల పాలనపై భారీ ర్యాలీ..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై వైఫల్యాలను నిరసిస్తూ కార్వాన్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఠాకూర్ జీవన్ సింగ్ అధ్యక్షతన భారీగా పాల్గొన్న నాయకులు అంబటి శ్రీనివాస్,శివరాత్రి రాములు,గున్నాల రంగారెడ్డి,సత్తిగౌడ్ ,బుర్హాన్, పాషా,మాజీ ఎంపిటిసి చందు,పటేల్,తిరుపతి,నరసింహచారి, తిరుపతి,శ్రీను, రాజేందర్,మధు,నరేష్,కార్వాన్ నియోజకవర్గ యూత్ నాయకులు కిషోర్, జగ్జీవన్ తదితర యువనాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ గుడిమల్కాపూర్ డివిజన్ జ్యోతిరావు పూలే స్టాచ్ నుండి ఆటో మరియు బైక్ ర్యాలీ బయలుదేరి యాదవ్ భవన్ చౌరస్తా,డిమల్కాపూర్ వెజిటబుల్ మార్కెట్,లక్ష్మీనగర్ చౌరస్తా టు రింగ్ రోడ్ చౌరస్తా టు లంగర్ హౌస్ గాంధీ స్టాచు టు రింగ్ రోడ్ టు రామ్ సింగ్ పుర టు పటేల్ హోటల్ టు దర్బార్ మైసమ్మ టెంపుల్ టు ఉప్పర్ బస్తీ అన్నపూర్ణ దేవాలయం జాఫర్ కూడా టు జ్యోతిరావు పూలే పూలే చౌరస్తా టు గోల్డెన్ ప్యాలెస్ చౌరస్తా వరకు చేరుకొని ముగించారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు,పార్టీ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భముగా జీవన్ సింగ్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో చేతులెత్తేసి విస్మరించిందని విమర్శించారు.

## కల్లూరు జాన్మియా మసీదులోబహిరంగ సభపోస్టల్ ఆవిష్కరణ



**ఖమ్మం,సెప్టెంబర్06(సూర్యరేఖ)**ముస్లింల ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన కొత్తగూడెం క్లబ్లో బస్టాండ్ ప్రక్కన మగ్రిబ్ సమాజ్ అనంతరం జిల్లా స్థాయి రెండవ గొప్ప బహిరంగ సభ జరగనున్నట్లు కల్లూరు మండల సదర్ ఎండి హనీఫ్,మసీదు కమిటీ సదర్ సయ్యద్ రావూఫ్,సయ్యద్ అలీ,అమీరుద్దీన్,ఎస్కే సిరారుద్దీన్లు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జన్మదిన మసీదులో ఈ మేరకు ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో జరుగునున్న జిల్లా స్థాయి బహిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించి వారు పిలుపునిచ్చారు .మహమ్మద్ సందేశం అనే అంశంపై జరుగుతుందని, ముఖ్యఅతిథులుగా ఉత్తరప్రదేశ్ కు చెందిన ప్రముఖులు హజరత్ మూలాన మహమ్మద్ సల్మాన్,జిజోర్ని నక్స్ బందీ సాహెబ్,ఢిల్లీకి చెందిన డాక్టర్ హాఫీస్ ఉర్ ఉర్ రెహమాన్ సాహెబ్ హిందూ ముస్లిం జన్ ఏక్ తా మంచ్ కాన్పూర్,కు చెందిన స్వామిలక్ష్మీ శంకరాచార్యులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.హిందూ ముస్లిం క్రిస్టియన్ అన్ని సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు షేక్ ముజాయిద్,ఎస్కే ఖాలీద్,ఎస్ డీ బాబా,గౌస్,ఎస్కే ఇర్ఫాన్,ఎస్ డి జావిద్,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో కన్నుల పండుగగా గణేష్ ఆగమన్ వేడుకలు..

**శివరాంపల్లిలో అంగరంగ వైభవంగా నిర్వహణ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**డీజేలు,ఆకర్షణీయ విద్యుత్‌దీపాలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా 'శివరాంపల్లి కా రాజా'**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లిలో గణేష్ ఆగమన్ 2026వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి.శివరాంపల్లి కా రాజా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శివరాంపల్లితో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.విఘ్నేశ్వరుడి విగ్రహానికి ఘనంగా స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఆగమన్ వేడుకల్లో భక్తుల సందడి నెలకొంది.నాలుగేళ్లుగా ఘనంగా ఆగమన్ వేడుకలు శివరాంపల్లి కా రాజా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా గణేష్ ఆగమన్ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ తెలిపారు.ప్రతి ఏడాది భక్తుల భాగస్వామ్యంతో వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈసారి కూడా వేడుకలను విజయవంతం చేసేందుకు అసోసియేషన్‌కు చెందిన సుమారు 30మంది సభ్యులు భక్తిశ్రద్ధలతో సమన్వయంతో పనిచేశారని తెలిపారు.

**భక్తులను ఆకట్టుకున్న విద్యుత్‌దీపాలంకరణలు..**

గణనాథుడికి 'శివరాంపల్లి కా రాజా'గా నామకరణం చేసి ప్రత్యేక అలంకరణలతో ఆగమన్ వేడుకలను నిర్వహించారు.ఆకర్షణీయమైన విద్యుత్‌దీపాలంకరణలు,భక్తి గీతాలు,డీజేలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.గణనాథుడి ఊరేగింపును తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో శివరాంపల్లి ప్రధాన రహదారులు భక్తులతో కిటకిటలాడాయి.

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు..**

గణేష్ ఆగమన్ వేడుకలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.చిన్నారులు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వేడుకలకు మరింత శోభ చేకూరింది.గణనాథుడి ఊరేగింపులో భక్తులు ఉత్సాహంగా పాల్గొని జై బోలో గణేశ్ మహారాజ్ అంటూ నినాదాలు చేశారు.

**ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు..**

ఈ వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,ప్రాంతం అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించారు .వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు,భక్తులకు అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఐక్యంగా నిర్వహించిన యువత గణేష్ ఆగమన్ వేడుకలను విజయవంతం చేసేందుకు అసోసియేషన్ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేశారు.వేలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించింది.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలు శివరాంపల్లి ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఘనమైన ప్రారంభాన్ని అందించాయి. భక్తి,సామాజిక ఐక్యతకు ప్రతీకగా వేడుకలు గణేష్ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా ప్రజలను,యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పలకల సాయిచంద్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం స్థానికుల సహకారంతో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది కూడా గణేష్ ఆగమన్ వేడుకలకు భారీ స్పందన లభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు,స్థానిక ప్రజలు,అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మణికొండలో భగీరథ సగర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభం..








**ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం..సంఘం అభివృద్ధికి సహకరిస్తానని హామీ**

**మణికొండ,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మణికొండలో నూతనంగా నిర్మించిన భగీరథ సగర (ఉప్పర)సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమ్యూనిటీ హాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు,సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ సంఘం సభ్యుల సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలు,సమావేశాలు,శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు.సంఘం సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.సమాజ అభివృద్ధిలో కుల,సామాజిక సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని,సభ్యులంతా ఐక్యంగా ముందుకు సాగుతూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడంతో భగీరథ సగర (ఉప్పర) సంఘం సభ్యుల సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలకు సొంత వేదిక ఏర్పడిందని నాయకులు తెలిపారు.సమావేశాలు,శుభకార్యాలు,సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు.సంఘం సభ్యుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భగీరథ సగర(ఉప్పర) సంఘం నాయకులు,సభ్యులు,స్థానిక ప్రజాప్రతిని ధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం కావడంతో సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు నాయకులు,సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం..

**800మందికి కంటి పరీక్షలు..180 మందికి శస్త్రచికిత్సల గుర్తింపు**




**ఖమ్మం,సెప్టెంబర్06(సూర్యరేఖ)**శ్రీషిరిడీసాయి రామ ధ్యాన మందిరం, కల్లూరు,పెనుబల్లి వారి ఆధ్వర్యంలో కాకినాడ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఆదివారం కల్లూరు పిఎంఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.శిబిరాన్ని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. శిబిరంలో సుమారు 800మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 180మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు.అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు.నేత్ర వైద్య నిపుణులు కె.హరిబాబు,ఆఫ్రిద్ తదితరులు కంటి పరీక్షలు నిర్వహించి,రోగులకు వైద్య సలహాలు అందించారు.శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించిన 180 మందికి ఈనెల20, 23,27తారీకుల్లో కాకినాడలో శస్త్రచికిత్సలు జరుగుతాయని నిర్వాహకులు వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొప్పరపు బలరామ్, పి.ఆర్. ఓ మోటూరి శివప్రసాద్,సత్యనారాయణ, నిర్వాహకులు జన్నారెడ్డి నరసింహారెడ్డి ,ట్రెజరర్ బాలాజీ,సీఐటీయూ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, రాచమల్ల నాగేశ్వరరావు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కే. సిరాజుద్దీన్, శ్రీనివాసరావు,రాజు,యాస శ్రీకాంత్,జిల్లెల్ల కృష్ణారెడ్డి,పీఎం ఎస్ హైస్కూల్ వీర రాఘవయ్య,విద్యార్థులు పాలంటీర్లుగా సత్తుపల్లి కాకతీయ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు,కల్లూరు మండల పదిమంది టీచర్లు రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులుగా,కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

## మహేశ్వరం భాజపా ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అరెస్ట్,ను నిరసిస్తూ గోల్కొండ పిఎస్ ముందు ధర్నా..





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మహేశ్వరం నియోజక వర్గంలో విదేశీయులైన పాకిస్తాన్,ను చెందిన వ్యక్తులు అక్రమంగా నివసిస్తున్నారనే ఆరోపణలతో మల్లాపూర్ మదీనా హిల్స్ ప్రాంతానికి పరిశీలన కోసం వెళ్తున్న సమయంలో మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ను పోలీసులు అడ్డుకుని,అదుపులోకి తీసుకుని గోల్కొండ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది.సమాచారం అందుకున్న భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మజ్జి పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ,పార్టీ అనుబంధ వివిధ మోర్చాల నాయకులు,కార్యకర్తలతో కలిసి వెళ్లి అందెల శ్రీరాములు యాదవ్ అరెస్ట్ ను నిరసిస్తూ ప్రభుత్వ వ్యతిరేఖ నినాదాలతో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.అరెస్ట్ విషయం తెలుసు కొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి చేరుకొని డిసిపి రాఘవేంద్ర రెడ్డి,ఏసీపీ గౌస్,లతో మాటాడి హైదరాబాద్ పరిసరాల్లోని జల్పల్లి, బాలాపూర్, మల్లాపూర్ వంటి ప్రాంతాల్లో నకిలీ ఆధార్ కార్డులతో పాకిస్తాన్,బంగ్లాదేశ్లకు చెందిన అక్రమ వలసదారులు నివసిస్తున్నారని, దీనిపై ప్రభుత్వం,పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు యు.పాండు కుమార్,శివ యాదవ్,రమేష్ చౌక్లే, కె.సతీష్,డి.శ్రీకాంత్ రావు,బాలాజీ, శ్రీకాంత్ రెడ్డి,సుధాకర్ యాదవ్ తదితర నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అత్తాపూర్ సర్కిల్ పరిధిలో శ్రావణ మాసం ముగింపు వేళ అన్నదానం..

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..భక్తులకు అన్నప్రసాద వితరణ**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** పవిత్ర శ్రావణ మాసం చివరి వారాన్ని పురస్కరించుకొని అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీరాంహారన్ అపార్ట్‌మెంట్ వాసులు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇన్నర్ రింగ్‌రోడ్డు చౌరస్తాలోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.శ్రావణ మాసం హిందువులకు అత్యంత పవిత్రమైన మాసంగా భావిస్తారు.ఈ మాసంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,వ్రతాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ నేపథ్యంలో శ్రావణ మాసం చివరి వారాన్ని పురస్కరించుకొని అపార్ట్‌మెంట్ వాసులు భక్తితో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి కుటుంబ సభ్యులు,సమాజ ప్రజల సుఖసంతోషాలు,ఆరోగ్యం,ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు,స్థానికులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.అన్నదాన కార్యక్రమంలో చిన్నారులు,మహిళలు,వృద్ధులు సహా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ అపార్ట్‌మెంట్ వాసులు సేవాభావాన్ని చాటుకున్నారు.పండుగలు, పర్వదినాలను కేవలం వ్యక్తిగతంగా జరుపుకోవడం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఐక్యత,మానవతా విలువలు మరింత బలపడతాయని నిర్వాహకులు తెలిపారు.ప్రతి ఒక్కరిలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.అన్నదానం మహాదానమనే భావనతో భక్తులకు ఆహారాన్ని అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు.అన్నదాన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది .కార్యక్రమానికి వచ్చిన భక్తులు నిర్వాహకుల సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరాంహారన్ అపార్ట్‌మెంట్ వాసులు మనోజ్‌గుప్తా, సంజయ్,పవన్,మోహిత్‌అగర్వాల్,హితేష్‌జైన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్లె చెరువు వద్ద హత్య కేసులో ముగ్గురి అరెస్ట్..

**పాతకక్షలు,గంజాయి విక్రయ వివాదమే కారణమని పోలీసుల వెల్లడి..**

**ఆధారాల ధ్వంసానికి యత్నం..**




**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పల్లె చెరువు సమీపంలో ఈ నెల 2న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు.మృతుడు మొహమ్మద్ ఖాజీ సోహైల్‌కు నిందితులకు మధ్య ఉన్న పాతకక్షలు,గంజాయి విక్రయాలకు సంబంధించిన వివాదాలే హత్యకు కారణమని పోలీసులు వెల్లడించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న సయ్యద్ అర్షద్ అలియాస్ అల్తమాష్ చాకు అలియాస్ బడా ముజ్రిమ్‌తో పాటు అతని సహచరులు మహమ్మద్ అబ్దుల్ రహీమ్,మహమ్మద్ ఇషాక్‌లను పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం..మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని అలీనగర్‌కు చెందిన మొహమ్మద్ ఖాజా మియా తన కుమారుడు మొహమ్మద్ ఖాజీ సోహైల్ హత్యకు గురైన ఘటనపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా,మృతుడితో గతంలో ఉన్న కక్షలు ,గంజాయి విక్రయాలకు సంబంధించిన విషయాల్లో ఏర్పడిన వివాదాల నేపథ్యంలో హత్యకు పథకం వేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.పథకం ప్రకారం సెప్టెంబర్1 రాత్రి మృతుడు,నిందితులు కలిసి మద్యం సేవించినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో అబ్దుల్ రహీమ్,మహమ్మద్ ఇషాక్‌లు మృతుడిని ద్విచక్రవాహనంపై పల్లె చెరువు వైపు తీసుకెళ్లి అబ్దుల్ కరీం ట్రేడర్స్ సమీపంలోకి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.అక్కడ ఇద్దరూ కలిసి కత్తులతో మృతుడిపై దాడి చేయడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.హత్య అనంతరం విషయాన్ని ప్రధాన నిందితుడు సయ్యద్ అర్షద్‌కు తెలియజేసినట్లు పేర్కొన్నారు.మృతుడు నిజంగా చనిపోయాడా లేదా నిర్ధారించుకోవడంతో పాటు,ఘటనా స్థలంలో ఉన్న కత్తులను తీసుకురావాలని అర్షద్ సూచించినట్లు పోలీసులు వెల్లడించారు.అనంతరం నిందితులు హత్యకు ఉపయోగించిన కత్తులు,ఘటన సమయంలో ధరించిన దుస్తులను వినాయక్‌నగర్ కల్లు కాంపౌండ్ సమీపంలోని చెత్తకుప్ప వద్దకు తీసుకెళ్లి కాల్చివేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.నిందితులు చూపించిన ప్రదేశంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి రెండు పిడిలేని కత్తులు,మరో కత్తితో పాటు నిందితుల మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.దర్యాప్తులో ప్రధాన నిందితుడు సయ్యద్ అర్షద్‌పై గతంలో 13 కేసులు,మహమ్మద్ అబ్దుల్ రహీమ్‌పై రెండు కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు.డీసీపీ రాజేంద్రనగర్,ఏసీపీ చాంద్రాయణగుట్ట ఆదేశాల మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు కొనసాగించి నిందితులను సెప్టెంబర్6న మధ్యాహ్నం 3 గంటల సమయంలో అరెస్టు చేసినట్లు తెలిపారు.హత్యకు దారితీసిన కారణాలు,నిందితుల పాత్ర,స్వాధీనం చేసుకున్న ఆధారాలపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాత్రంతా వెంటాడిన వాహనాలు..2

**తహసీల్దార్ ఫిర్యాదుతో కలకలం!**

**నిజానిజాలు తేల్చాలని పోలీసులకు ఫిర్యాదు..**




**మందమర్రి,సెప్టెంబర్06(సూర్యరేఖ)**మందమర్రి మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ భద్రతకు సంబంధించిన ఆందోళన ఇప్పుడు పోలీసుల ముందుకు చేరింది.తనను అనుమానాస్పద వాహనాలు వెంబడించాయని,తన కదలికలను గమనిస్తూ కొంతమంది వ్యక్తులు రెక్కీ నిర్వహించినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన రామకృష్ణాపూర్ పోలీసులకు ఆదివారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.తహసీల్దార్ తెలిపిన వివరాల ప్రకారం..శనివారం రాత్రి మహిళా భవనం వద్ద అక్రమ బియ్యం రవాణా జరుగుతోందన్న సమాచారం అందడంతో పోలీసులకు సమాచారం ఇచ్చి,రెవెన్యూ సిబ్బందితో కలిసి అక్కడి పరిసరాలను పరిశీలించారు.అయితే అక్రమ బియ్యం రవాణాకు సంబంధించిన ఆధారాలు లభించలేదని తెలిపారు.అనంతరం ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ కారు అనుమానాస్పదంగా కనిపించిందని,విచారించగా అది సంగీ సంతోష్‌కు చెందినదిగా తెలిసిందని తహసీల్దార్ పేర్కొన్నారు. కొద్దిసేపటికే అదే వాహనం తనను అనుసరిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు.ఇంటి సమీపంలోని షెడ్డు వద్ద కూడా ఆ కారు కనిపించడంతో అనుమానం మరింత బలపడిందని తెలిపారు. షెడ్డు వద్దకు వెళ్లి పరిస్థితిని గమనించే సమయంలో బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి కారులో కూర్చొని అనంతరం మంచిర్యాల వైపు వెళ్లినట్లు చెప్పారు.తాను డ్రైవర్ భాస్కర్, మరో వ్యక్తితో కలిసి బైక్‌పై వారిని అనుసరించగా మరో వాహనం తమను ఫాలో అవుతున్నట్లు గుర్తించామని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుమానంతో ఓటీ హోటల్ వద్ద 30 నిమిషాలు వేచి చూసినా ఆ వాహనం మళ్లీ తమను అనుసరించినట్లు తెలిపారు.అనంతరం శ్రీనివాస గార్డెన్స్ సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లగా అనుమానాస్పద వాహనం అక్కడ కూడా కనిపించిందని,రాత్రి సుమారు 10:30గంటల నుంచి తెల్లవారుజామున 3:30గంటల వరకు అక్కడే వేచి చూసి అనంతరం వెళ్లిపోయినట్లు తహసీల్దార్ వివరించారు.తనకు సంగీ సంతోష్‌తోగానీ, ఇతర వ్యక్తులతోగానీ వ్యక్తిగత కక్షలు లేవని సతీష్ కుమార్ శర్మ స్పష్టం చేశారు.అయినప్పటికీ తనను ఎందుకు అనుసరించారనే విషయం తెలియడం లేదన్నారు. ఈ వ్యవహారం వెనుక సంగీ సంతోష్ హస్తం ఉండొచ్చనే అనుమానాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేపట్టి వాహనాల కదలికలు,సీసీ కెమెరా దృశ్యాలు, సంబంధిత వ్యక్తుల వివరాలను పరిశీలిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. తహసీల్దార్ చేసిన ఆరోపణలు,అనుమానాలు దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉంది.

## గణేష్ మండప నిర్వాహకులతో సమన్వయ సమావేశం..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణేష్ చతుర్థి పండుగను దృష్టిలో ఉంచుకుని నవాబ్ సాహెబ్ ఫంక్షన్ హాల్లో సెప్టెంబర్ 14నుంచి 25వరకు జరగనున్న గణేష్ నవరాత్రి పూజలు,అనంతరం చెరువులలో నిమగజాన కార్యక్రమాలను పురస్కరించుకొని నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంకు ముఖ్య అతిధిగా గోల్కొండ డిసిపి జె.రాఘవేందర్ రెడ్డి,ఏడిఎల్ కృష్ణగౌడ్,లు పాల్గొని మాట్లాడుతూ...నిర్వాహకులు పాటించవలసిన ముందుజాగ్రత్త మరియు భద్రతా చర్యల గురించి వారికి వివరించడం జరిగింది.వాటిలో చెరువుల సరైన నిర్మాణం,విద్యుత్ కనెక్షన్లు,ఆగమన కార్యక్రమాలపై ఆంక్షలు, మండపాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు,డీజేల నిషేధం ఇతర ముఖ్యమైన భద్రతా మార్గదర్శకాలు సూచించారు.ఈ సమావేశంలో ఆసిఫ్నగర్ ఏసీపీ కె.శ్రీనివాస్, ఆసిఫ్నగర్ డివిజన్ మెహదీపట్నం ఇన్స్పెక్టర్ ఎస్.మల్లేష్,ఆసిఫ్నగర్ ఎన్.ఆనంద్,హబీబ్నగర్ పురుషోత్తం,లతో పాటు ఎస్ఐలు,సిబ్బంది హాజరయ్యారు.సుమారు 150మంది గణేష్ మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## గురువులకు ఘన సత్కారం..జ్ఞానదీపాలకు వందనం

**సీఎస్ఐ సెయింట్ థామస్ చర్చిలో టీచర్స్ డే వేడుకలు..**





**మందమర్రి,సెప్టెంబర్06(సూర్యరేఖ)**విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే గురువులకు ఘనంగా సత్కారం లభించింది.మందమర్రి పట్టణంలోని సీఎస్ఐ(సెయింట్ థామస్)చర్చిలో ఆదివారం టీచర్స్ డే వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్,కమిటీ సభ్యులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు.గురువుల సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనన్యసామాన్యమని అన్నారు.విద్యాబోధనతో పాటు విలువలు, క్రమశిక్షణ,నైతికతను పెంపొందిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులు చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. గురువుల సేవలను కేవలం ఒకరోజుకే పరిమితం చేయకుండా,వారి కృషిని నిరంతరం గుర్తిస్తూ గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సునీల్‌కుమార్ ,పద్మారావు,సామ్యూల్,క్రిష్టఫర్, కిరణ్,సంధ్య యిర్మీయా,మధుసూదన్ తదితరులతో పాటు సంఘస్తులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# కేసీఆర్ రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు..

**ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..**

**కాంగ్రెస్ 1000రోజుల పాలనపై బీఆర్ఎస్ భారీ ఆటో ర్యాలీ..**

**హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుతో ఆందోళన..ప్రభుత్వంపై పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తీవ్ర విమర్శలు**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ఆటో ర్యాలీ పుఖాన్ బ్రిడ్జి నుండి హైదర్ షాకోట్ సన్ సిటీ బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ మీదుగా ఆరమైసమ్మ దేవాలయం వరకు తాగింది.అక్కడ ఆటో వాళ్ళని ఉద్దేశించి రాజేంద్రనగర్ ఇంచార్జ్ మాట్లాడడం జరిగింది. భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు.నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం పలు డివిజన్ల మీదుగా ఉత్సాహంగా కొనసాగింది.పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రైతులు,ఆటో కార్మికులు,నిరుద్యోగులు సహా వివిధ వర్గాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ర్యాలీ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.కేసీఆర్ రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ1000 రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజల మద్దతు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురవుతున్నారని కార్తీక్‌రెడ్డి ఆరోపించారు.రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. రుణమాఫీ,రైతుబంధు,పంటలకు మద్దతు ధర వంటి అంశాల్లో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.విత్తనాలు, ఎరువుల కోసం రైతులు మళ్లీ క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని మండిపడ్డారు.ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్తీక్‌రెడ్డి అన్నారు.సరైన ప్రత్యామ్నాయ ప్రణాళిక లేకుండా తీసుకున్న నిర్ణయాల కారణంగా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు.ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి కుటుంబాల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని అన్నారు.ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'మార్పు' పేరుతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకెళ్తోందని కార్తీక్‌రెడ్డి విమర్శించారు.ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా రాజకీయ ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బాధిత వర్గాల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కోలన్ సుభాష్‌రెడ్డి,మాజీ మేయర్ ప్రేమ్‌గౌడ్, బండ్లగూడ డివిజన్ అధ్యక్షుడు ఎన్.నాగరాజు,నవీన్, రవీందర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, రాముయాదవ్, అక్యాంరాఘవేందర్‌యాదవ్ ,మైసిరెడ్డి,అశోక్‌కుమార్,జీవన్‌దాస్,ఎడ్లపాడు సూర్యం,రామస్వామి,గంజి రాజు,కొంపల్లి జగదీష్,సీనియర్ మహిళా నాయకు రాలు శాంతినాయక్,సునీల్, వినోద్,మోహన్ ,రామకృష్ణ, సింహాచలం,పలు డివిజన్ల అధ్యక్షులు,నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు,ఆటో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులపై కాదు.. సింగరేణి బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

**అసెంబ్లీ వేదికగా కార్మికుల సమస్యలపై పోరాడాలి..**

**గనులపై రాజకీయ జోక్యం వద్దు..**

**సీఐటీయూ నేతలు**



**మందమర్రి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** సింగరేణి సంస్థకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించడంతో పాటు కార్మికుల సొంతింటి కలను నెరవేర్చేందుకు అసెంబ్లీ వేదికగా ప్రజాప్రతినిధులు పోరాడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) నేతలు డిమాండ్ చేశారు.ఆదివారం రామకృష్ణాపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్,అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ...సింగరేణి నుంచి సీఎస్ఆర్ నిధులు పొందడంలో చూపుతున్న శ్రద్ధను సంస్థకు రావాల్సిన బకాయిలు ఇప్పించడంలో ప్రభుత్వం ఎందుకు చూపడం లేదని వారు ప్రశ్నించారు.కార్మికులపై నిజమైన ప్రేమాభిమానాలు ఉంటే అసెంబ్లీ వేదికగా సంస్థ బకాయిలు,సొంతింటి సమస్యపై ప్రభుత్వాన్ని నిలదీయాలని అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు సూచించారు.ఇప్పటికే రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థ ఆర్థికంగా నష్టపోయిందని ఆరోపించిన వారు, మరోసారి రాజకీయ నాయకులు కార్మికుల్లోకి చొరబడే ప్రయత్నాలను కార్మికులు గమనించాలని అన్నారు.రాజకీయ నాయకులు సమస్యలపై అసెంబ్లీలో పోరాడాలే తప్ప గనుల వద్దకు వచ్చి కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దని హితవు పలికారు.ఈ నెల 8వ తేదీతో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలను సమానంగా చూడాలని వారు కోరారు.గుర్తింపు పొందిన సంఘాల నాయకులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో సమానంగా విధులు నిర్వహించేలా చూడాలని డిమాండ్ చేశారు.అన్ని సంఘాల పట్ల యాజమాన్యం పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు. తాము చేసుకున్న ఒప్పందాలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పలేని పరిస్థితిలో ఉన్న కొందరు నాయకులు ఇతర సంఘాలను విమర్శించడానికే పరిమితమవుతున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ,దెబ్బటి శ్రీనివాస్,వివిధ గనుల సెక్రటరీలు నాగవెల్లి శ్రీధర్, పసుపునూటి శ్రీకాంత్, దనిశెట్టి సురేష్,భేతి భరత్,సయ్యద్ అమీర్, ఆర్గనైజర్ చైతన్యరెడ్డి,సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డికి తరలివెళ్లిన జిల్లా జనసేన నాయకులు..



**కామారెడ్డి,సెప్టెంబర్06(సూర్యరేఖ)**మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి జనసేన పార్టీ నాయకులు సంగారెడ్డికి బయలుదేరి వెళ్లారు.సిద్దిపేట నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున సంగారెడ్డికి తరలివెళ్లారు.పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,జనసేన పార్టీ సిద్దిపేట నియోజికవర్గ ఇంచార్జి దాసరి పవన్,గొడుగు శివ ఆధ్వర్యంలో నాయకులు,అభిమానులు సమావేశానికి బయలుదేరారు. అనంతరం .దాసరి పవన్ మాట్లాడుతూ...జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం,రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయం పెంచడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గం నుండి వార్డు నంబర్ బండిపల్లి జమున,కృష్ణగౌడ్,మల్లేశం, బాలు,పరశు రాములు,రమేష్ గౌడ్,సాయికిరణ్, రవి, అహ్మద్,అఖిల్,రాము,తరుణ్ తదితరులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు

## నేడు ప్రతి డివిజన్‌లో 420హామీలపై' ప్రజావాణి ద్వారా అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలి..

తీగుళ్ల పద్మారావుగౌడ్



**సికింద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన 420హామీల అమలుపై ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారులకు వినతిపత్రాలు అందజేయాలని సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు,మాజీ కార్పొరేటర్లు,మహిళా నేతలు,కార్యకర్తలు,బూత్ కమిటీ ప్రతినిధులకు శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ పిలుపునిచ్చారు.పార్టీ నాయకత్వం, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు(కేటీఆర్) ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా ఈనెల 2వ తేదీ నుంచి సికింద్రాబాద్ పరిధిలో వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.సెప్టెంబర్ 7న ప్రతి డివిజన్‌లో '420హామీలపై' ప్రజా వాణి ద్వారా అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని,అలాగే సెప్టెంబర్ 8న ప్రభుత్వ వైఫల్యాలపై ప్రెస్‌మీట్లు నిర్వహించి,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు.

## బాలికపై లైంగిక దాడి..నిందితుడి అరెస్టు



**బెల్లంపల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** శాంతిఖనిలో ఇంటి ముందు ఆడుకుంటున్న బాలికను సమీపంలో నివసించే కాంపెల కిష్టయ్య తన ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందింది.ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత బాలిక భయంతో ఏడుస్తూ ఇంటికి చేరుకుని తల్లికి విషయం చెప్పడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.దీంతో బెల్లంపల్లి రెండో పట్టణ ఎస్ఐ సి.హెచ్.తిరుపతి కేసు నమోదు చేశారు. బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. హనోక్ దర్యాప్తు చేపట్టి ఆదివారం మధ్యాహ్నం నిందితుడు కాంపెల కిష్టయ్యను అరెస్టు చేశారు.అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

# చలో చార్మినార్‌కు పోలీసుల బ్రేక్..





**అందెల శ్రీరాములు అక్రమ అరెస్ట్..**

**తెలంగాణ విమోచన జైత్రయాత్రకు అనుమతి నిరాకరణ..**

**పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి**

**అరెస్ట్ అప్రజాస్వామికమన్న కొండా**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** తెలంగాణ విమోచన జైత్రయాత్రలో భాగంగా నిర్వహించ తలపెట్టిన 'చలో చార్మినార్' కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములును పోలీసులు అరెస్ట్ చేసి గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.గత నెల 22న చలో చార్మినార్ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ అందెల శ్రీరాములు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అనుమతి ఇవ్వకుండా పోలీసులు కార్యాలయానికి నోటీసులు అంటించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య పద్ధతిలో జైత్రయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అయితే కార్యక్రమానికి అనుమతి నిరాకరించడంతో పాటు అందెల శ్రీరాములును అరెస్ట్ చేయడం పట్ల బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అందెల శ్రీరాములు అరెస్ట్ విషయం తెలుసుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి కూడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అందెల శ్రీరాములును పరామర్శించారు.అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి డీసీపీ రాఘవేంద్రను కలిసి అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అందెల శ్రీరాములు అరెస్ట్ అప్రజాస్వామికమని ఆరోపించారు.తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియజేయడమే చలో చార్మినార్ జైత్రయాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాల్సిన కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం,అందెల శ్రీరాములును అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదని అన్నారు.అనుమతి కోసం ముందుగానే దరఖాస్తు చేసినప్పటికీ పోలీసులు అనుమతి ఇవ్వకుండా చివరి నిమిషంలో నోటీసులు జారీ చేసి అరెస్ట్ చేయడం పట్ల బీజేపీ నాయకులు ప్రశ్నించారు.చలో చార్మినార్ కార్యక్రమాన్ని అడ్డుకోవడం ద్వారా తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు.ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని,శాంతియుతంగా నిర్వహించాలనుకున్న కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియలో బిజెపి అనుకూల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది..

**ఉద్దడి జగదీష్ కుమార్**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** ఎస్ఐఆర్ ప్రక్రియను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ బిజెపికి అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించే కుట్ర చేస్తోందని భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉద్దడి జగదీష్ కుమార్ మాట్లాడుతూ...ముఖ్యంగా కార్వాన్ నియోజకవర్గ పరిధిలో బీజేపీకి మద్దతుదారులుగా ఉన్న లక్షలాది మంది ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తుండటంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడి బీజేపీకి అండగా నిలుస్తున్న ఓటర్ల పేర్లను ఉద్దేశపూర్వకంగా ఏరివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.చివరకు బీజేపీ కీలక నాయకుల కుటుంబ సభ్యుల,50సంత్సరాల వయస్సు ఉంది ఇక్కడే పుట్టి పలు మార్లు ఓట్లు వేసిన వారి ఓట్లను కూడా అధికారుల తప్పిదాలతో సాంకేతిక కారణాలు,నిబంధనల పేరుతో వేధిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న బీఎల్ఓలంతా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని గుర్తుచేస్తూ,అధికార పార్టీ అక్రమ ఒత్తిళ్లకు తలొగ్గకుండా వారు రాజ్యాంగబద్ధమైన విధులను పూర్తిగా నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పక్కా ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి న్యాయపరంగా పోరాడతామని ఆయన హెచ్చరించారు.

## 70క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత--ఇద్దరిపై కేసు



**చెన్నూర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 70క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులు తనిఖీల్లో పట్టుకున్నారు.సెప్టెంబర్6న భీమారం గ్రామ శివారు జోడువాగు వద్ద తనిఖీలు నిర్వహించగా, టీఎస్-19-టీఏ-4511,టీఎస్-10-యూసీ-7848 నంబర్ల గల రెండు బొలెరో పికప్ వాహనాల్లో తరలిస్తున్న సుమారు70క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.బియ్యం విలువ సుమారు రూ.1.40లక్షలు కాగా,రెండు వాహనాల విలువ సుమారు రూ.4 లక్షలు.మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.5.40 లక్షలుగా అధికారులు తెలిపారు.ఈ ఘటనపై డిప్యూటీ తహసీల్దార్ చల్ల స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమారం ఎస్సై ఏ.రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితులు తాళ్లపెల్లి గోపాల్, పస్తం సమ్మయ్యలను అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టారు.పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమారం పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఆటోల ర్యాలీ విజయవంతం..





**సికింద్రాబాద్ ,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10:30 గంటలకు తాగునీరు,వీధి దీపాలు,శాంతి భద్రతలు,ట్రాఫిక్,బస్తీ దవాఖాన సాధన కోసం నిర్వహించిన ఆటోల ర్యాలీ విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,విశ్వకర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు వేములవాడ మహాత్మాచారి, సీతాఫల్మండి మాజీ కార్పొరేటర్ సామెల హేమ, బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ,కరాటే రాజు,కుమార్,బిజ్జంకి రాజేష్,మరిపల్లి రవి,అస్గర్ అలీ,జియా బాయి,సద్దాం,కుషి,శైలేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## స్వామి వివేకానందుడి ఆశయ సాధనే ఆరోగ్య కేంద్రం లక్ష్యం

**విజయవంతంగా గ్రామ శ్రీ ఉచిత వైద్య శిబిరం**

**265 మందికి వైద్య పరీక్షలు,ఉచితంగా మందుల పంపిణీ**



**దామరగిద్ద,సెప్టెంబర్ 6(సూర్య రేఖ):**మద్దెలబీడ్ గ్రామంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రామకృష్ణ మఠం స్వామి వివేకానంద ఆరోగ్య కేంద్రం సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది.మానవసేవే మాధవసేవ అన్న స్వామి వివేకానందుడి ఆశయ సాధనే లక్ష్యంగా హైదరాబాద్ రామకృష్ణ మఠం,స్వామి వివేకానంద ఆరోగ్య కేంద్రం పనిచేస్తున్నాయని ఉమ్మడి జిల్లా రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి రాజ మల్లేషం,వివేకానంద ఆరోగ్య కేంద్రం కోఆర్డినేటర్ వేణు,డాక్టర్ శ్రీధర్ రెడ్డిలు అన్నారు.సాటి మనుషులకు తమకు తోచిన రూపంలో సహాయం అందించడమే నిజమైన మానవసేవ అని అన్నారు.ప్రతి మనిషిలో దైవాన్ని చూడాలని,మానవ సేవ ద్వారా సమాజానికి మేలు చేయాలని సూచించారు.మద్దెలబీడ్ గ్రామంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన 265 మందికి వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.వైద్య శిబిరానికి సహకరించిన వైద్యులను రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం పూజా మందిరంలో స్వామి వివేకానంద స్టడీ సర్కిల్ నిర్వహణపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.తదుపరి స్టడీ సర్కిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వైద్య శిబిరంలో సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి,చర్మ వ్యాధుల నిపుణుడు డాక్టర్ విఘ్నేష్,జనరల్ ఫిజీషియన్ మరియు స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రమ్య వైద్య సేవలు అందించారు.వివేకానంద ఆరోగ్య కేంద్రం కోఆర్డినేటర్ వేణు,వివేకానంద స్టడీ సర్కిల్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు,రుద్ర సముద్రం రాములు,సర్పంచ్ తిరుమలమ్మ భగవంతు,మాజీ సర్పంచ్ బాలప్ప,రామకృష్ణ సేవా సమితి సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

## సేవ అర్థాన్ని మరిచిన రాజకీయ నాయకులు

**తెల్ల బట్టలు వేసుకుని తిరిగితే పెద్దమనిషి అనరు**

**ప్రజల్లో ఉండి సమస్యలను గుర్తిస్తేనే విశ్వాసం**

**ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని పల్లె బండ నర్సింలు పిలుపు**



**నారాయణపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ):** తెల్ల బట్టలు వేసుకుని తిరిగినంత మాత్రాన పెద్దమనిషి అని ప్రజలు గుర్తించరని,ప్రజల్లో ఉంటూ పరిసరాలను పరిశీలించి ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై దృష్టి సారించినప్పుడే ప్రజలు నాయకులను నమ్ముతారని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె బండ నర్సింలు అన్నారు.నాయకులు ప్రజలకు దూరంగా ఉంటూ నల్ల అద్దాలు దించకుండా తిరిగితే,వారిని ఎలా దించాలా అని ప్రజలు ఆలోచించే పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు.ప్రజలు తమ సమస్యలను నాయకుల వద్దకు తీసుకువచ్చిన తర్వాత పరిష్కరించడం మాత్రమే ప్రజా సేవ కాదని,నాయకులే ప్రజల వద్దకు వెళ్లి ప్రతి ప్రాంతంలో ఏయే సమస్యలు ఉన్నాయో తెలుసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పనిచేస్తే ఎన్నికల సమయంలో డబ్బులు ఇచ్చి గెలవాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుందని ప్రశ్నించారు.ప్రజలకు సమయం కేటాయించకుండా ఎక్కడ కబ్జా చేద్దాం,ఎక్కడ కొనుగోలు చేద్దాం,ఎక్కడ అమ్ముదాం అనే ఆలోచనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.ప్రజా సేవ చేస్తామని రాజకీయాల్లోకి వచ్చి సేవ అనే పదానికే అర్థాన్ని మార్చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన నాయకులు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు.సేవ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధానాలకు స్వస్తి పలకాలని సూచించారు.ప్రజలు తమపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఓటు వేసి ఒక సీటులో కూర్చోబెడుతున్నారని,ఆ కుర్చీ వెనుక వేలాది మంది ప్రజల విశ్వాసం,ఆశలు,నమ్మకం ఉన్నాయని గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని,ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేసే నాయకులకే ప్రజల ఆదరణ ఉంటుందని పల్లె బండ నర్సింలు పేర్కొన్నారు.

# కొడంగల్‌లో తెలంగాణ రక్షణ సేన విస్తరణకు కవిత పిలుపు

తెలంగాణ రక్షణ సేనలో చేరిన బీజేపీ నాయకుడు రాజా ప్రభాకర్

కోస్గి పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని పిలుపు

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కవిత సూచన




**కొడంగల్,సెప్టెంబర్ 6(సూర్య రేఖ):** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలానికి చెందిన బీజేపీ నాయకుడు రాజా ప్రభాకర్ తన అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ కండువాలు కప్పి రాజా ప్రభాకర్‌తో పాటు ఆయన అనుచరులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ చేరికతో కొడంగల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనకు మరింత బలం చేకూరిందని పార్టీ నాయకులు తెలిపారు.అనంతరం నారాయణపేట జిల్లా తెలంగాణ రక్షణ సేన నాయకులతో కవిత సమావేశమై పార్టీ భవిష్యత్ కార్యాచరణ,నియోజకవర్గాల్లో పార్టీ విస్తరణపై దిశానిర్దేశం చేశారు.కోస్గిలో జరగనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేసేందుకు నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆమె సూచించారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని,ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని కవిత నాయకులకు సూచించారు.పార్టీ విస్తరణకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని,ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని కోరారు.ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల తరఫున పోరాడాలని నాయకులు,కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్,జిల్లా యువత అధ్యక్షుడు మనోజ్ కుమార్ గౌడ్,కొత్తపల్లి పార్టీ అధ్యక్షుడు శివశంకర్,మద్దూర్ మండల పార్టీ అధ్యక్షుడు మరికంటి రవికుమార్,ఖాజీపూర్ వెంకటప్ప,నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శులు పల్లెబండ నర్సింలు,వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన రాజా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు,కార్యకర్తలు పార్టీలో చేరేలా కృషి చేస్తామని అన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

# గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసుల సమావేశం..

**సికింద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ కాలనీ,గంగపుత్ర కాలనీ,ఎంసీహెచ్ కాలనీ, రాంనగర్ ప్రాంతాల్లోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ విగ్రహాల ఏర్పాటు,మండపాల నిర్వహణ, విద్యుత్ భద్రత,నిమజ్జనం ఏర్పాట్లు తదితర అంశాలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విగ్రహం ఎత్తు పరిమితంగా ఉండడంతో పాటు ఆయా కాలనీల పరిస్థితులకు అనుకూలంగా ఉండాలని సూచించారు.మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగినంత దారి వదిలి,చుట్టుపక్కల నివాసితులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యుత్ కనెక్షన్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు విద్యుత్ శాఖ అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు.దీపాల వద్ద గాజు కవర్ ఏర్పాటు చేయడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.లడ్డూ తదితర ప్రసాదాల భద్రత కోసం రాత్రి వేళల్లో నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు మండపం వద్ద అందుబాటులో ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలని,ప్రతిరోజు పూజా కార్యక్రమాల అనంతరం సౌండ్ సిస్టమ్‌ను తగ్గించి రాత్రి 10గంటలలోపు కార్యక్రమాలను ముగించాలని సూచించారు.మండపాల వద్ద నీరు,ఇసుకను అందుబాటులో ఉంచాలని తెలిపారు.నిమజ్జనం రోజున వీలైనంత త్వరగా కార్యక్రమాన్ని ప్రారంభించి అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని, చిన్నారులు,మహిళల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.డీజే,ప్యాడ్ బ్యాండ్, క్రాకర్స్,స్మోక్ తదితర వాటిని నిషేధించినట్లు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిమజ్జనం ర్యాలీలో





పువ్వులు,రంగులు,పేపర్లు రోడ్డుపై వెళ్లే ప్రజలపై చల్లరాదని సూచించారు.నిమజ్జన వాహనాల కండిషన్, డ్రైవర్ సామర్థ్యాన్ని ముందుగానే పరిశీలించడంతో పాటు తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ర్యాలీ మార్గంలో కిందికి వేలాడుతున్న విద్యుత్, నెట్‌వర్క్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మణికొండలో భగీరథ సగర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభం..

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం..సంఘం అభివృద్ధికి సహకరిస్తానని హామీ



**మణికొండ,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మణికొండలో నూతనంగా నిర్మించిన భగీరథ సగర (ఉప్పర)సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమ్యూనిటీ హాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు,సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ సంఘం సభ్యుల సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు,శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు.సంఘం సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.సమాజ అభివృద్ధిలో కుల,సామాజిక సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని,సభ్యులంతా ఐక్యంగా ముందుకు సాగుతూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడంతో భగీరథ సగర (ఉప్పర) సంఘం సభ్యుల సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాలకు సొంత వేదిక ఏర్పడిందని నాయకులు తెలిపారు.సమావేశాలు, శుభకార్యాలు,సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సంఘం సభ్యుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భగీరథ సగర(ఉప్పర) సంఘం నాయకులు,సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం కావడంతో సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు నాయకులు,సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై విరుచుకుపడ్డ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు:

రెండు రోజుల తనిఖీల్లో 341మందిపై కేసులు నమోదు




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** నగర రహదారులపై ప్రయాణికుల భద్రతను పెంపొందించడానికి,రోడ్డు ప్రమాదాలను నివారించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా ఈనెల 4,5వ తేదీలలో రెండు రోజుల పాటు నగరం అంతటా డ్రంకెన్ డ్రైవింగ్ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సోదాల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ341మంది డ్రైవర్లు పట్టుబడ్డారని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.పోలీసుల వివరాల ప్రకారం పట్టుబడిన వారిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ఉన్నారన్నారు.మొత్తం 341కేసులలో 282ద్విచక్ర వాహనాలు,27త్రిచక్ర వాహనాలు(ఆటోలు),32 నాలుగు చక్రాల (కార్లు)వాహనాల డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించిన వారి రక్తంలో ఆల్కహాల్ స్థాయిలను నిర్ధారించే బ్రీత్ అనలైజర్ పరీక్షలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి.ప్రమాదకర స్థాయిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.మద్యం సేవించిన పరిమాణం ఆధారంగా నమోదైన కేసుల వివరాలు 30నుంచి 50శాతం మధ్య69 కేసులు,51నుంచి100 శాతం మధ్య148 కేసులు,101నుంచి150 శాతంమధ్య 66 కేసులు,151నుంచి 200శాతంమధ్య 23 కేసుల,201నుంచి 250శాతంమధ్య 15కేసులు,251నుంచి 300శాతం మధ్య 11కేసులు,300 అంతకంటే ఎక్కువ శాతం 9కేసులు నమోదు కావడం నమోదు జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల సహించేది లేదుఅనే విధానాన్ని అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని,రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని,తనిఖీలలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## కోడిపందేల స్థావరంపై దాడి,22 మంది అరెస్ట్..రూ.3.60లక్షల నగదు,31కోళ్లు స్వాధీనం





**శంషాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)**నగర శివారు శంషాబాద్ జోన్ పరిధిలో నిర్వహిస్తున్న కోడి పందేలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో దాడి చేసి 22మందిని అరెస్టు చేశారు.రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నెగూడ ఆర్టీవో కార్యాలయం వెనుక రాజేశ్వర్‌రెడ్డి పౌల్ట్రీ ఫామ్‌లో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.దీంతో ఆదిభట్ల పోలీసులతో కలిసి శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు.ఈ దాడుల్లో నిందితుల నుంచి రూ.3.60 లక్షలు,పందెం కోళ్లు,146కోడి కత్తులు,20 సెల్ఫోన్లు, స్కోర్ నోట్బుక్ స్వాధీనం చేసుకున్నారు.3 కార్లు,3 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.సీజ్ చేసిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుందని పోలీసుల అంచనా..పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులు ఇతర ప్రాంతాల నుంచి బెట్టింగ్గారులను పిలిపించి, కోడి పందేల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు.ఈ వ్యవహారంలో ప్రధాన నిర్వాహకుడు,భూమి యజమాని పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.కోడి పందేలు,జూదానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.


## ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం..




**నార్సింగి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం కలకలం రేపింది. ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్ సాయిని పోలీసులు అరెస్టు చేయకపోవడంతో ఆమె మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోంది.ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకుంటున్న మాధురిని కుటుంబ సభ్యులు కాపాడారు.ఈశ్వర్ సాయి పెళ్లి చేసుకుంటానని మోసం చేయడంతోనే మాధురి రాథోడ్ సూసైడ్ చేసుకునేందుకు యత్నించింది.పోలీసులు అతడ్ని అరెస్ట్ చేయకుండా తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారని మాధురి రాథోడ్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో అతడిపై ఫిర్యాదు చేసిన మూడు రోజులకే ఆమె ఆత్మహత్యాయత్నం చేశారు.ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.గత ఆగస్టు 22వ తేదీన నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్ సాయిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఈశ్వర్ సాయి ఆశ్రయించాడు. పెళ్లి పేరుతో నమ్మించి తనను మోసం చేశాడంటూ బాధితురాలు మాధురి రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు.అతడిని పోలీసులు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆరోపించారు.ఈ కేసు నమోదైన తర్వాత ఈశ్వర్ సాయి పరారీలో ఉన్నాడు.అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం..

*టీం ఏకదంత ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన*
*మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి*



**మౌలాలి,సెప్టెంబర్06(సూర్యరేఖ)**మౌలాలి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ ఎం.జే. కాలనీ స్ట్రీట్ నంబర్--1లో టీం ఏకదంత ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినాయక చవితి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.కమిటీ సభ్యుల ఆహ్వానానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ఉత్సవాలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొంటానని తెలిపారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు స్వాతిక్,మరియు మీత్ శ్రీవత్సవ,కమిటీ సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## మహ్మద్ ప్రవక్త జీవితం నేటి తరానికి మార్గదర్శనం..



**రాజేంద్రనగర్ ,సెప్టెంబరు06 (సూర్యరేఖ)** జమాతే ఇస్లామీ హింద్ రాజేంద్రనగర్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం పీడీపీ చౌరస్తాలోని రాయల్ హయత్ ఫంక్షన్ హాల్ లో మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలు,ఆయన చూపిన మార్గాలను వివరిస్తు ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ మహ్మద్ అజారుద్దీన్ సాహెబ్ ప్రారంభించారు.గ్రాండ్ సీరహ్ ఎక్స్పో 2026 పేరుతో ఈ ప్రదర్శన ను ఏర్పాటు చేశారు.సీరహ్,కు సంబందించిన వివిధ అంశాలను ప్రతిబింబిస్తు 55కుపైగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.మహ్మద్ ప్రవక్త జీవన ప్రయాణం, బోధనలు,విలువలు, మానవాళికి అందించిన సందేశాన్ని సందర్శకులకు వివరించారు.ఈ ప్రదర్శన ద్వారా కుటుంబాలు, పిల్లలు,యువతతో పాటు ఇతర సందర్శకులు మహ్మద్ ప్రవక్త జీవితాన్ని తెలుసుకోవడానికి,ఆయన కాలితీత బోధనలు నేటి దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమైనవోతెలుసుకున్నారు.కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ రాజేంద్రనగర్ యూనిట్ అధ్యక్షులు జనాబ్ వికార్ అహ్మద్ సాహెబ్,స్థానిక నాయకులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్,సర్వరాజ్ సిద్ధిఖీ,ముజాహిత్ సికిందర్ లు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ప్రజారోగ్యం ముప్పు

### జవహర్‌నగర్ డంపింగ్ యార్డులోని డబ్ల్యూటీఈ ప్లాంటు వల్ల దేశంలోనే అత్యధిక కాలుష్యం
### ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లకన్నా అధిక కాలుష్యానికి కారణమవుతున్న వైనం
### శ్వాసకోశ సమస్యల బారిన పడుతున్న హైదరాబాద్ పరిసర ప్రాంత ప్రజలు
### సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ తాజా నివేదికలో వెల్లడి



**హైదరాబాద్:** దేశంలోని పట్టణ ప్రాంతాల్లో చెత్త డంపింగ్ యార్డుల వల్ల తలెత్తుతున్న పర్యావరణ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ఏర్పాటు చేసిన చెత్త నుంచి విద్యుత్ తయారీ (డబ్ల్యూటీఈ) ప్లాంట్లు ఆ సమస్యను తీర్చకపోగా అందుకు విరుద్ధంగా అత్యధిక స్థాయిలో పారిశ్రామిక కాలుష్యానికి కారణమవుతున్నట్లు సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ (సీఎఫ్ఏ) చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, రాగి తయారీ పరిశ్రమలను మించిన స్థాయిలో డబ్ల్యూటీఈ ప్లాంట్లు కాలుష్యాన్ని వెదజల్లుతున్నట్లు తేలింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) కాలుష్య సూచీ ప్రకారం వీటికి 100కి 100 స్కోరు వచ్చినట్లు పేర్కొంది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో 48 మెగావాట్ల సామర్థ్యంగల డబ్ల్యూటీఈ ప్లాంటు ఉన్నప్పటికీ ఇది దేశంలోని చెత్త డంపింగ్ యార్డుల్లోకెల్లా అత్యధిక మీథేన్ వాయువు విడుదలకు కారణమవుతోందని.. ప్రపంచంలోనే ఇది నాలుగో అతిపెద్ద మీథేన్ కాలుష్యకారకంగా మారిందని సీఎఫ్ఏ తెలిపింది. జవహర్‌నగర్ నుంచి గంటకు 5.9 టన్నుల చొప్పున ఏటా సుమారు 49 వేల టన్నుల మీథేన్ వాయువు వాతావరణంలోకి విడుదలవుతోందని.. ఇది ఏటా గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తున్న 39.6 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్‌కు సమానమని అధ్యయనం పేర్కొంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలితోపాటు ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ అధికారిక గణాంకాలను పరిశీలించి రూపొందించిన ఈ నివేదికను సుప్రీంకోర్టుతోపాటు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కు సమర్పించినట్లు సీఎఫ్ఏ వెల్లడించింది.

ఈ నివేదిక ప్రకారం.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి విడుదలవుతున్న అత్యంత విషపూరితమైన రసాయన ద్రవాలు (లీచేట్) స్థానిక భూగర్భ జలాలను, చెరువులను పూర్తిగా కలుషితం చేస్తున్నాయి. అంతరిక్షం నుంచి నాసా (నాసా జేపీఎల్), కార్బన్ మ్యాపర్ ఉపగ్రహాలు గుర్తించేంత స్థాయిలో ఇక్కడి ఉద్గారాలు ఉండటం ఇక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. దీని ఫలితంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, కేన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాల బారిన పడుతున్నారు. భూగర్భ జలాలు భారీగా కాలుష్యం బారిన పడుతున్నాయి. మరోవైపు రంగారెడ్డి జిల్లాలోని సిద్ధాపూర్‌లో ఏటా 4 వేల టన్నుల సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన డబ్ల్యూటీఈ ప్లాంటు వల్ల ఆ ప్రాంతం మరో జవహర్‌నగర్‌గా మారుతుందని సీఎఫ్ఏ ఆందోళన వ్యక్తం చేసింది. డబ్ల్యూటీఈ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ, పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలు అవసరం లేకుండా ఉండేందుకు 2025లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి దేశంలోని డబ్ల్యూటీఈ ప్లాంట్లను రెడ్ కేటగిరీ నుంచి బ్లూ కేటగిరీలోకి మార్చడంపై సీఎఫ్ఏ అభ్యంతరం తెలిపింది. ఈ నిర్ణయం కాలుష్యకారక పరిశ్రమలకు రక్షణ కల్పించడమేనని.. అందువల్ల డబ్ల్యూటీఈ ప్లాంట్లను తిరిగి రెడ్ కేటగిరీలోకి తీసుకురావాలని డిమాండ్ చేసింది.

### గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఆశావహుల జాబితా
# ఢిల్లీకి పంపిన టీపీసీసీ

**హైదరాబాద్:** వచ్చే ఏడాది మార్చి లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అధికార కాంగ్రెస్ పార్టీ ఆశావహుల జాబితా ఢిల్లీకి చేరినట్టు తెలుస్తోంది. హైదరాబాద్--రంగారెడ్డి--పాలమూరు ఉమ్మడి జిల్లాల నియోజకవర్గానికి ఆరుపేర్లు, నల్లగొండ--ఖమ్మం--వరంగల్ ఉమ్మడి జిల్లాల నియోజకవర్గానికి ఏడు పేర్ల చొప్పున అధిష్టానానికి వెళ్లాయని, ఈ పేర్లపై పార్టీ ముఖ్యులతో చర్చలు జరిపి ఢిల్లీ పెద్దలు నిర్ణయం తీసుకుంటారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.

**మంత్రుల అభిప్రాయం మేరకు..**

ఈ రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారాయి. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న ఉమ్మడి జిల్లా ఉన్న ఓ నియోజకవర్గం, పూర్తిగా కాంగ్రెస్ పార్టీ పట్టున్న మూడు జిల్లాల్లో రెండో నియోజకవర్గం ఉన్న నేపథ్యంలో ఈ రెండు చోట్ల గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల కసరత్తును టీపీసీసీ నిర్వహించింది. ఇందులో ఆయా జిల్లాల్లో ప్రాతినిధ్యం వహిస్తోన్న మంత్రుల అభిప్రాయం కీలకంగా తీసుకుంది. పాలమూరు స్థానంలో నేతల అభిప్రాయాలు సేకరించే బాధ్యతలు మంత్రి దామోదరకు, నల్లగొండ స్థానంలో మంత్రి ఉత్తమ్‌కు బాధ్యతలు అప్పగించినట్టు సమాచారం. ఈ ఇరువురు ఆయా జిల్లాల్లోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జులు, డీసీసీ అధ్యక్షులతో మాట్లాడి వారి అభిప్రాయం మేరకు ఆరు పేర్లతో షార్ట్ లిస్టు చేసినట్టు తెలుస్తోంది. నల్లగొండ స్థానం నుంచి తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి కుమారుడు సర్వోత్తంరెడ్డి, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాశ్‌నేత, యువ నాయకుడు డాక్టర్ లోకేశ్‌యాదవ్, చనగాని దయాకర్‌ల పేర్లను పంపినట్టు తెలుస్తోంది. ఓ ఆర్టీఐ కమిషనర్ పేరును కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు.

పాలమూరు స్థానం నుంచి టీశాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, విద్యావేత్త గౌరి సతీశ్, టీపీసీసీ నేత సామా రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నేత గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్‌ల పేర్లను పంపినట్టు సమాచారం. ఈ పేర్ల నుంచి ఎవరో ఒకరి అభ్యర్థిత్వాలను ఖరారు చేసే అవకాశాలున్నాయని, ఢిల్లీలో జరిగే సమావేశంలోపు ఇతర పేర్ల ప్రతిపాదనలు ఏవైనా వస్తే వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే ఢిల్లీ పెద్దలతో సీఎంతో పాటు పార్టీ ముఖ్య నేతలు కలిసిన సందర్భంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలపై కూడా చర్చ జరుగుతుందని, వీలున్నంత త్వరలోనే ఓటరు నమోదు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఈలోపే అభ్యర్థిత్వాలు ఖరారవుతాయని అంటున్నాయి.

# నర్సరీకి నిధులెక్కడ? మొక్కల సంరక్షణ ఏదీ!



వనపర్తి పట్టణ కేంద్రంలోని శ్రీనివాసపూర్ 8వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురికికాల్వల నిర్వహణ, పారిశుధ్యం, హరితహారం, నర్సరీ నిర్వహణపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, దేవర్ల నరసింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో మురికికాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో పారిశుధ్య సమస్యలు నెలకొంటున్నాయని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కాల్వల శుభ్రతపై అధికారులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.రూ.1.50 కోట్ల నర్సరీ పరిస్థితిపై ఆందోళన,గతంలో సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాసపూర్‌లో సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో నర్సరీ ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను పార్కులు, ఇతర నర్సరీలకు, హరితహారం కార్యక్రమాలకు పంపించేవారని పేర్కొన్నారు.అదే విధంగా సుమారు రూ.50--60 లక్షలతో పాలీహౌస్ ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం దాని నిర్వహణ సరిగా లేక చిన్న మొక్కల స్థానంలో పెద్ద వృక్షాలు పెరిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

నర్సరీని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేయడానికి కనీసం రూ.20 లక్షలు కేటాయించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పర్యావరణం, పారిశుధ్యంపై చిత్తశుద్ధి లేదని ఆరోపణ,కాంగ్రెస్ ప్రభుత్వానికి పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యంపై చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. నర్సరీలు, హరితహారం మొక్కల సంరక్షణ, మురికికాల్వల శుభ్రతపై అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ శంకరమ్మ, బాబు నాయక్ అధ్యక్షత వహించగా, రైతు సమితి అధ్యక్షుడు దేవర్ల నరసింహ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, స్టార్ రహీం, దేగ మహేశ్వర్‌రెడ్డి, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, మంద రాము, నాశనల్లి రాజు, సాగర్, సిరువాటి శంకర్, నందిమల్ల రమేష్, మునికుమార్, సిరిగిరి మన్యం, అస్లాం, శివగౌడ్, లక్ష్మణ్ గౌడ్, గోకం శివకుమార్, పసుల బాలకృష్ణ, సేవ్య నాయక్, ఆరిఫ్, ఆదర్శ్, వజ్రాల రమేష్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## రూ.4 వేల పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్..
## వృద్ధుడి ప్రశ్నకు కాంగ్రెస్ ఎమ్మెల్యే రియాక్షన్ ఇదే.



420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల విఫలపాలనపై ఇప్పటికే బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. కాగా కాంగ్రెస్ హామీల పరిస్థితి ఎలా ఉందో తెలియజేసే వీడియో ఇది. రూ.4 వేల పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అంటూ వృద్ధుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేను నిలదీశాడు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల సంబరాల కార్యక్రమం నిర్వహించింది. అయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతున్న సమయంలో సదరు వృద్ధుడు పెన్షన్ ఎప్పుడిస్తారు అని అడిగారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ.. ముందుగా మనం ముందుగా చేసినటువంటి కార్యక్రమాల గురించి చెప్పేందుకు ఈ ప్రోగ్రాంను ఏర్పాటు చేశామంటూ.. పెద్దాయన అడిగిన ప్రశ్నకు జవాబివ్వకుండా దాటవేశాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

## స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌కు
## బీకేసీఏ క్రీడాకారుల ఎంపిక



**కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు ప్రతిభావంతులైన క్రీడాకారులు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-16 స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికై జిల్లా స్థాయిలో సత్తా చాటారు. కే. మేఘ శర్వాన్ పి. జై గణేష్ రెడ్డి ఎ. సాయి సాకేత్‌లు తమ ప్రతిభను ప్రదర్శించి ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. సోమవారం నుండి ప్రారంభం కానున్న టోర్నమెంట్‌లో వీరు ఉమ్మడి ఖమ్మం జిల్లా మొదటి జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు. జిల్లా స్థాయి నుంచి అత్యున్నత స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించడం పట్ల దీఖజూా కోచ్‌లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. దీఖజూా కోచ్ పంతంగి సాయి నిరంజన్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిరంతర సాధన, కష్టపడే తత్వంతో క్రీడాకారులు ఈ స్థాయికి చేరుకున్నారని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## తలాపునే గోదావరి, తాలిపేరు..
## బీడు భూమిగా ఏజెన్సీ కోనసీమ

**వర్షాల కోసం రైతన్నల ఎదురు చూపులు**



**దుమ్ముగూడెం :** ఏజెన్సీ కోనసీమగా పేరున్న దుమ్ముగూడెం మండలంలో ఈ ఏడాది వరిపంట సాగు చేయడం రైతులకు కష్టంగా మారింది. మండలంలో పంటలు వేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో సాగునీరు కరువై పంటలు బీడుగా మారుతున్నాయి. మండలంలోని పైడాకుల మడుగులో చిన గుబ్బలమంగి ప్రాజెక్టు ఆయకట్టు కింద 2,550 ఎకరాల వరి సాగు ప్రతి ఏటా చేస్తుంటారు. వర్షాకాలంలో మూడుసార్లు నిండితే పంటలు పండుతాయి. కానీ ఈసారి ఎగువన చత్తీస్‌గఢ్ లో వర్షాలు లేకపోవడంతో నీరు రాలేదు. ఈ ఏడాది రైతులు నార్లు పోసి ఎదురు చూస్తున్నారు. అలాగే చిన నల్లబెల్లి చెరువు ఆయకట్టు 410 ఎకరాలు సాగులో ఉంది. కాగా ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో రైతులు నార్లు పోసి ఎదురు చూస్తున్నారు. ముందుగా కొంత వర్షం పడటంతో నాట్లు వేశారు. గుబ్బలమంగి ప్రాజెక్టు కింద 2,500 ఎకరాలు ఉండగా 500 ఎకరాలు మాత్రమే వరి సాగు చేశారు. నల్లబెల్లి చెరువు కింద 25 ఎకరాలు సాగు చేశారు. మిగతా భూమంతా బీడు భూములుగా మారాయి. తలాపునే తాలిపేరు కెనాల్ ఉంది. తూరుబాక వరకు తాలిపేరు కెనాల్ ద్వారా సాగునీరు వెళ్తుంది. కాని ఆ ప్రాంతంలో చెరువులు నింపడానికి ఉపయోగం లేదని రైతులు అంటున్నారు. గోదావరి పక్కన ఉన్నప్పటికీ తాలిపేరు గోదావరి నదులు ఉన్నప్పటికీ మాకు ఉపయోగం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టును ఆర్ఆర్ఆర్ పథకంలో పెట్టి అభివృద్ధి చేశారు. అనంతరం దీని నిర్వహణ మరిచిపోవడంతో ఇప్పుడు నీరు లేక వెలవెలబోతుంది.

## సూపర్‌బజార్‌ను ప్రైవేటుపరం చేయొద్దు..

**బెల్లంపల్లి :** సింగరేణి కార్మికులు,ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సూపర్‌బజార్‌ను బడా వ్యాపారస్తులకు అప్పగించొద్దని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సూపర్‌బజార్‌ను సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలని కోరారు.నిర్వహణలో లోపాలు ఉంటే సరిదిద్దాలని,ప్రైవేటుపరం చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని అన్నారు.లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టి.మని రామ్ సింగ్,టీఎన్‌టీయూసీ (ఎస్‌సీఎల్‌యూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అంబాల మహేందర్(ఎస్‌జీకేఎస్)సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఎం.పోచమల్లు ఏఐఎఫ్‌టీయూ శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి,గజ్జె దుర్గయ్య బెల్లంపల్లి పట్టణ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, మధునయ్య,రాజు ఏఐఎఫ్‌టీయూ రీజియన్ నాయకులు పాల్గొన్నారు

# కనుమరుగవుతున్న సింగిల్ లారీ ఓనర్ల వ్యవస్థ

సొంతంగా ఒక లారీ కొనుక్కొని, దాన్నే నమ్ముకుని జీవిస్తున్న సింగిల్ లారీ ఓనర్ల వ్యవస్థ కనుమరుగవుతోంది. ఆటోమొబైల్ తయారీ సంస్థలు అనుసరిస్తున్న వ్యాపార వ్యూహాలు, ప్రతి 3--4 సంవత్సరాలకే కొత్త మోడళ్లను మార్కెట్లోకి ప్రవేశపెట్టడం సామాన్య లారీ యజమానులకు మోయలేని ఆర్థిక భారంగా మారుతోంది. మారుతున్న మార్కెట్, కస్టమర్ల డిమాండ్లతో పాత బండ్లను పక్కనపెట్టి, భారీ అప్పులు చేసి మరీ కొత్త మోడళ్లను కొనాల్సిన పరిస్థితి. పాత బండి అప్పు తీరకముందే, మరో కొత్త వాహనాన్ని కొనాల్సి రావడం ఒంటరి లారీ యజమానులను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తోంది. దీంతో చేసేదేమీలేక వేలాది మంది యజమానులు తమ వాహనాలను విక్రయించి డ్రైవర్లుగా మిగిలిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ జిల్లాల్లో ఇలాంటి వారి సంఖ్య ఈ రెండున్నర దశాబ్దాల్లో 50,000 మందికిపైమాటే. రాష్ట్రంలో ఏటా 2--3 వేల మంది తమ వాహనాలను అమ్ముతున్నట్టు సమాచారం. సరుకు రవాణా వాహనాలు తెలంగాణలో 1.80 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల లారీలు ఉంటాయి. 1 లేదా 2 లారీలు ఉన్న యజమానులు 60 శాతం ఉంటారు. మూడు దశాబ్దాల క్రితం మార్కెట్ అంతా 6 టైర్ల లారీలదే. ఇప్పుడు అధిక వాటా 16 టైర్లున్న లారీలది.



### క్రెడిట్ స్కోర్ లేక..

వాహన యజమానులు, డ్రైవర్లలో మెరుగైన క్రెడిట్ స్కోర్ లేనివారు 70 శాతంపైనే ఉండడం వారి ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతోంది. క్రెడిట్ స్కోర్ లేకపోవడంతో ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు రుణం ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. దీంతో చేసేదీమీ లేక 24--36 శాతం అధిక వడ్డీ అయినా, ఎన్‌బీఎఫ్‌సీలను ఆశ్రయిస్తున్నారు. ఎన్‌బీఎఫ్‌సీల నుంచి రుణం తీసుకునేవారి సంఖ్య సగం ఉంటోంది.

### వాటికే మొదటి ప్రాధాన్యం

మార్కెట్ అంతా పెద్ద పెద్ద కార్పొరేట్ లాజిస్టిక్స్ కంపెనీల చేతుల్లోకి వెళ్తోంది. ఈ కంపెనీలు, సరుకు రవాణా చేసే క్లయింట్లు ఎప్పుడూ కొత్త మోడల్, ఎక్కువ మైలేజ్, మెరుగైన సేఫ్టీ ఫీచర్లు , అధిక బరువు మోయగలిగే వాహనాలకే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం 16కుపైగా చక్రాలు ఉన్న వాహనాలకే సుదూర ప్రాంతాలకు సరుకు రవాణా గిరాకీ ఉంటోంది. 14, 12, 10, 6 టైర్ల లారీలు తక్కువ దూరాలు, లేదా ఒకట్రెండు రాష్ట్రాలకే పరిమితం అవుతున్నాయి.

### ఈఎంఐ తీరకముందే..

వాహనానికి సంబంధించిన నెలవారీ వాయిదాలు చెల్లించి, అది పూర్తిగా సొంతం కావడానికి కనీసం 4--5 ఏళ్ల సమయం పడుతుంది. కానీ ట్రక్కుల తయారీ కంపెనీలు ప్రతి 3--4 ఏళ్లకే మెరుగైన మైలేజీ ఇచ్చే నూతన మోడళ్లను రంగంలోకి దించుతున్నాయి. పాత బండి లోన్ పూర్తిగా తీరకముందే, మార్కెట్‌లో పోటీ తట్టుకోవడానికి పాత వాహనాన్ని తక్కువ ధరకు అమ్ముకొని, మళ్లీ కొత్త మోడల్ కోసం అప్పుల ఊబిలోకి కూరుకుపోవాల్సి వస్తోందని లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అప్‌గ్రేడేషన్‌కు రాయితీలు..

ఒకవైపు డీజిల్ ధరల పెరుగుదల, టోల్ ప్లాజా చార్జీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం భారం ఉండగా, మరోవైపు కంపెనీల కొత్త మోడళ్ల ఒత్తిడి తోడైంది. పాత బండ్లకు రీసేల్ వాల్యూ (అమ్మకం ధర) దారుణంగా పడిపోతోంది. కంపెనీలు క్రమం తప్పకుండా మోడళ్లను మార్చడం వల్ల స్పేర్ పార్ట్స్ కొరత కూడా తలెత్తుతోంది. ఈ వ్యూహాత్మక మార్కెట్ మాయాజాలంలో కార్పొరేట్ ఫ్లీట్ ఆపరేటర్లు తట్టుకోగలుగుతున్నా, కేవలం ఒకటో రెండో బండ్లు ఉన్న సాధారణ యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


### డ్రైవర్లు కావలెను..

సరుకు రవాణా రంగాన్ని డ్రైవర్ల కొరత పట్టిపీడిస్తోంది. వాహనాల సంఖ్యతో పోలిస్తే 40 శాతం డ్రైవర్ల కొరత ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 10 ఏళ్ల క్రితం డ్రైవర్ బత్తా నెలకు రూ.25 వేలు. ఇప్పుడు రూ.50 వేలు దాటింది. అయినా డ్రైవింగ్‌ను వృత్తిగా ఎంచుకోవడానికి యువత ఆసక్తి చూపడం లేదు.

# రియల్ ఎస్టేట్‌లో కీలక సంస్కరణలు

భవన నిర్మాణ అనుమతుల విధానం మరింత సులభతరం చేసేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఎంప్యానెల్డ్ థర్డ్ పార్టీలు ఇచ్చే సాంకేతిక పరిశీలన, తనిఖీ నివేదికల ఆధారంగా పట్టణ స్థానిక సంస్థలు నిర్ణయాలు తీసుకునే విధానానికి అవకాశం కల్పిస్తూ ఆగస్టు 1న జీఓ 229ను జారీ చేసింది. దీంతో ఆమోదిత లేఅవుట్లలో 500 చదరపు మీటర్ల వరకు ప్లాట్ విస్తీర్ణం, 10 మీటర్ల వరకు ఎత్తు ఉన్న వ్యక్తిగత నివాస భవనాలకు ఎంప్యానెల్డ్ థర్డ్ పార్టీ తనిఖీ నివేదిక ఆధారంగా అనుమతి లేదా తిరస్కరణ జారీ చేయవచ్చు. అలాగే 300 చ.మీటర్ల వరకు ప్లాట్, 10 మీటర్ల వరకు ఎత్తు ఉన్న భవనాలకు కంప్లీషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ విషయంలోనూ థర్డ్ పార్టీ తనిఖీ నివేదిక పరిగణనలోకి తీసుకోవచ్చు.

200 చదరపు మీటర్ల వరకు ప్లాట్, ఏడు మీటర్ల వరకు ఎత్తు ఉన్న వ్యక్తిగత భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తీసుకోవడం ఐచ్ఛికమని జీఓ పేర్కొంది. కానీ భవన నిబంధనలు, జోనింగ్ రెగ్యులేషన్లు, మాస్టర్‌ప్లాన్, ఇతర చట్టబద్ధమైన ప్రమాణాలను సడలించే అధికారం మాత్రం థర్డ్ పార?టలకు లేదు. ఆ అధికారం సంబంధిత మున్సిపల్ కమిషనర్ వద్దే ఉంటుంది. కేసుల కేటాయింపు, తనిఖీలు, ఆడిట్, ఉల్లంఘనలపై చర్యలు వంటి పర్యవేక్షణ వ్యవస్థను కూడా జీఓ సూచించింది. ఇదే సంస్కరణలను మరింత పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలతో హైరైజ్ భవనాలు, గ్రూప్ హౌసింగ్, గేటెడ్ కమ్యూనిటీలు, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలు, మిక్స్‌డ్ యూజ్ ప్రాజెక్టులకు దశలవారీగా విస్తరించాలని స్థిరాస్తి వర్గాలు కోరుతున్నాయి.



### పెద్ద ప్రాజెక్టులకు ఇబ్బందులు..

పెద్ద నిర్మాణ ప్రాజెక్ట్‌ల అనుమతికి అగ్నిమాపక, ట్రాఫిక్ పోలీసు, కాలుష్య నియంత్రణ మండలి, జలమండలి, విద్యుత్ సంస్థలు, అవసరమైన చోట ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, పర్యావరణ విభాగాల అనుమతులు, ఎన్ఓసీలు అవసరమవుతాయి. నిర్మాణదారుడు ఒక్కో శాఖను సంప్రదించాల్సి వస్తోంది. ఒకే పత్రాలు, డ్రాయింగ్‌లు, సాంకేతిక వివరాలను పలుమార్లు సమర్పించాలి. ఒకవేళ అభ్యంతరాలు వస్తే డిజైన్‌ను పలుమార్లు మార్చాల్సి వస్తోంది. దీంతో కాలయాపన జరిగి ప్రాజెక్టు వ్యయం పెరుగుతోంది. ఈ భారం పరోక్షంగా గృహ కొనుగోలుదారుడిపై పడే అవకాశం ఉంటుంది.

### ఒకే దరఖాస్తు అన్ని శాఖల సమన్వయం

హైరైజ్, గ్రూప్ హౌసింగ్, కమర్షియల్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం నిజమైన సమగ్ర డిజిటల్ సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలి. నిర్మాణదారుడు ఒకేసారి దరఖాస్తు, భూమి పత్రాలు, మాస్టర్‌ప్లాన్ వివరాలు, ఆర్కిటెక్చరల్ డ్రాయింగ్‌లు, స్ట్రక్చరల్ కాన్సెప్ట్, ఫైర్ సేఫ్టీ ప్లాన్, ట్రాఫిక్ అధ్యయనం, నీరు--డ్రైనేజీ వివరాలు, విద్యుత్, పర్యావరణ సమాచారాన్ని సమర్పించాలి. ఆన్‌లైన్‌లోనే అవసరమైన శాఖలు ఎన్ఓసీలను అందజేయాలి. తీవ్రమైన ప్రజా భద్రత లేదా చట్టపరమైన అంశం బయటపడితే తప్ప, ఇప్పటికే పరిశీలించిన అంశాలను పదేపదే తిరిగి తెరవకుండా స్పష్టమైన విధానం ఉండాలి.

# నిధుల విడుదల నిల్

**హైదరాబాద్ :** 'ప్రజల పనియే పాలకుని పని. ప్రజల సుఖమే పాలకుని సుఖం. ప్రజల ప్రియమే పాలకుని ప్రియం. ప్రజల హితమే పాలకుని హితం'.. ఇవీ మహాభారతం అనుశాసనిక పర్వంలో చెప్పిన రాజనీతి హితవచనాలు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వీటిని ఆచరణలో తూచా తప్పకుండా అమలు చేశారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు. పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, రైతుబంధు తదితర వినూత్న, విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టి సంక్షేమానికి కొత్త నిర్వచనం చెప్పారు.దేశానికి కొత్తదారిని చూపారు. కానీ.. ఇప్పుడు కాంగ్రెస్ వెయ్యి రోజుల్లోనే పరిస్థితి తారుమారయ్యింది. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చేవెళ్ల, కామారెడ్డి, మైనారిటీ తదితర డిక్లరేషన్ల పేరిట సర్కార్ అరచేతిలో వైకుంఠం చూపించింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మొండిచేయి చూపుతున్నది. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో సంక్షేమ శాఖలు సంక్షోభంలో కూరుకుపోయాయి. దేశానికి దిక్సూచిలా నిలిచిన కేసీఆర్ పథకాలు ఒక్కొక్కటిగా అటకెక్కుతున్నాయి. అమలు చేస్తున్న స్కీములకు అత్తెసరు నిధులను కేటాయించడమేగాక, అవీ విడుదల చేయని దుస్థితి నెలకొన్నది. చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్లు ఉత్తముచ్చటగా మిగిలాయి. మైనారిటీ డిక్లరేషన్ బోగస్‌గా మారింది. రుణాల మంజూరు, ఉపాధి, నైపుణ్య శిక్షణలకు నిధుల్లేక కార్పొరేషన్లు కునారిల్లిపోతున్నాయి. కొత్త పథకాల జాడ లేదు. ఉన్న పథకాలకు దిక్కులేదు. గురుకులాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అర్ధంతరంగా ప్రాణాలు విడుస్తున్నారు. సంక్షేమ శాఖలకు కీలక అధికారులు లేకపోవడంతో పాలన గాడి తప్పింది. పథకాల అమలు గతితప్పింది. సంక్షేమ రంగం కాస్తా సం'క్షామ'రంగంగా మారిపోయింది.

### కార్పొరేషన్లన్నీ నిర్వీర్యం

కార్పొరేషన్ల ఏర్పాటుపై కాంగ్రెస్ హామీలు ఉత్తమాటలుగా మిగిలిపోయాయి. బీసీ కులాల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి యువతకు రూ.10లక్షల వరకు పూచీకత్తు లేకుండా, వడ్డీలేని రుణాలను అందిస్తామంటూ పార్లమెంట్ ఎన్నికల ముందు హడావుడిగా పలు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కానీ గడిచిన వెయ్యిరోజుల్లో కార్పొరేషన్లకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన 8 బీసీ కులాలు రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, సగర (ఉప్పర) వాల్మీకి బోయ, కృష్ణబలిజ, భట్రాజ్, కుమ్మరి ఫెడరేషన్లను సైతం కార్పొరేషన్లుగా మార్చాలని నిర్ణయించినా ఇప్పటికీ ఉత్తర్వులు రాలేదు. మాల, మాదిగలకు, ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తామని చెప్పినా ఆచరణకు నోచుకోలేదు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ.863 కోట్లతో ఎస్సీ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయడంతోపాటు, 80వేల మంది నుంచి దరఖాస్తులను స్వీకరించినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ట్రైకార్ ద్వారా గిరిజనులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించి రూ.265 కోట్లను సబ్సిడీ రుణాలుగా అందివ్వాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ హయాంలోనే 45.81కోట్లు విడుదల చేసింది. మిగతా రూ.219.19 కోట్లను ఇప్పటికీ ఇవ్వడం లేదు.


రాజీవ్ యువవికాసం స్కీమ్ కింద దరఖాస్తులు తీసుకుని ఏడాదిన్నర గడిచినా అతీగతీ లేకుండా పోయింది. దాదాపు 16.27లక్షల మంది యువత ఎదురు చూస్తున్నారు.

రాష్ట్ర ఏర్పాటు నాటికి తెలంగాణ సమాజం చిన్నాభిన్నమై, దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా సంక్షేమ రంగం కునారిల్లింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తొలి ప్రాధాన్యతగా సంక్షేమ కార్యక్రమాలను ఎంచుకున్నారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు, దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, కార్మికులు.. ఇలా సబ్బండవర్గాల కోసం మానవీయకోణంలో ఆలోచించారు. అనేక వినూత్న, విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారు. విద్య, వైద్యంతోపాటు సామాజిక భద్రత పథకాలతో భరోసా కల్పించారు.



# అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది

గత ఏడాది 'ఓజీ' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని దక్కించుకుంది తమిళ సొగసరి ప్రియాంక మోహన్. తాజాగా ఈ భామ తమిళంలో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. శింబు 'అరసన్' చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఓ అవార్డు వేడుకలో వెల్లడించింది ప్రియాంక మోహన్. వెట్రిమారన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల ప్రియాంక మోహన్ ఆనందం వ్యక్తం చేసింది. 'వెట్రిమారన్ మేకింగ్‌స్టైల్ నాకు చాలా ఇష్టం. ఆయన ఎంచుకునే కథలు కూడా వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. 'అరసన్'లో నా పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుంది. అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమా కోసం నేను నార్త్ చెన్నై తాలూకు యాసను నేర్చుకున్నా' అని చెప్పింది ప్రియాంక మోహన్. 'అరసన్' చిత్రంలో విజయ్ సేతుపతి, ఆండ్రియా జెరేమియా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.



# గన్స్‌కి గట్స్ ఉండాలి!

అగ్ర హీరో బాలకృష్ణ నటిస్తున్న 111వ చిత్రానికి 'దాదా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం టైటిల్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ మాస్ అవతారంలో గ్యాంగ్‌స్టర్ వైబ్‌తో కనిపిస్తున్నారు. 'నాకు గురిపెట్టడానికి ఒంట్లో పొగరు, వేలికి ట్రిగ్గర్ ఉంటే సరిపోదు. బుల్లెట్స్‌కి బలుపు, గన్స్‌కి గట్స్ ఉండాలి' అంటూ బాలకృష్ణ చెప్పిన సంభాషణ ఆకట్టుకునేలా ఉంది. మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, రచన-దర్శకత్వం: గోపీచంద్ మలినేని.




## మన ప్యానెల్‌దే విజయం

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి (2026) అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికల్లో మన ప్యానెల్, ప్రోగ్రెసివ్ ప్యానెల్ పోటీ పడ్డాయి. మన ప్యానెల్ నుంచి సి.కల్యాణ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా చదలవాడ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మోహన్ వడ్లపట్ల, దామోదర ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా అమ్మిరాజు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఎంపికయ్యారు.ప్రపంచ పటాలు పరిశీలించండి ఏషియన్ సునీల్, మోహన్‌గౌడ్, మైత్రీ రవి, నిరంజన్ రెడ్డి, డి.ఎస్.రావు, పద్మిని, శివలెంకకృష్ణ ప్రసాద్, దానయ్య, వంశీ నందిపాటి, పల్లి కేశవరావు, శ్రీనివాసరావు, పుల్లారావు, బాపిరాజు, ఆర్.కె.గౌడ్, నయీం కార్యవర్గ సభ్యులుగా గెలుపొందారు. ఈ ఎన్నిల్లో మన ప్యానెల్ నుంచి అత్యధిక మంది సభ్యులు విజయం సాధించారు. కార్యదర్శి పదవి అంశంపై కోర్టు కేసు నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ ఫలితాన్ని సీల్డ్ కవర్‌లో కోర్టుకు అప్పగించనున్నారు. ఈ నెల 8వ తేదీన కార్యదర్శి ఎన్నికల ఫలితాన్ని వెల్లడించనున్నారు.

## ఎన్టీఆర్ సినిమాలో అదిరిపోయే స్పెషల్ సాంగ్.. భారీ సెట్‌లో ఇద్దరు హీరోయిన్లతో మాస్ ట్రీట్!





యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 'డ్రాగన్' లేదా 'బ్రూస్ లీ' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా ఇప్పటికే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి సినిమాలతో తనదైన యాక్షన్ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌ను ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. సినిమా కోసం ఓ భారీ స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు భారీ విజువల్స్‌కు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. అదే తరహాలో ఎన్టీఆర్ సినిమాకు కూడా ఆయన స్పెషల్ సాంగ్‌ను భారీ స్థాయిలో డిజైన్ చేస్తున్నట్లు టాక్.ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. పాటలో కనిపించే విజువల్స్ ప్రేక్షకులకు థియేటర్‌లో మాస్ ట్రీట్ ఇచ్చే విధంగా ఉండబోతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సినిమా కథ, యాక్షన్‌తో పాటు ఈ పాట కూడా హైలైట్‌గా నిలిచేలా ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# ఘనంగా 'మండాడి' ప్రీ రిలీజ్ ఈవెంట్..

## సినిమాపై హైప్ పెంచేసిన చిత్ర యూనిట్!




తమిళ వర్సటైల్ నటుడు సూరి, టాలీవుడ్ ట్రెండ్ సెట్టింగ్ యంగ్ హీరో సుహాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక మరియు విభిన్నమైన ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'మండాడి'. ప్రముఖ నిర్మాత ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బోట్ రేసింగ్ ప్రధానాంశంగా, ఎవ్వరూ చూడని సరికొత్త సముద్రపు నేపథ్యంలో అత్యంత రిస్క్‌తో కూడిన ఛాలెంజింగ్ పరిస్థితులలో ఈ సినిమాను రూపొందించారు. ఇందులో టాలెంటెడ్ నటి మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో ప్రేక్షకులను అలరించనున్నారు. సెప్టెంబర్ 10న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ముఖ్య అతిథిగా విచ్చేసి సినిమా పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్‌పై ప్రశంసలు కురిపిస్తూ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నగర పర్యటనలను అన్వేషించండి ఈ వేడుకలో హీరో సుహాస్ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నానని భావోద్వేగంగా పంచుకున్నారు. ఈ రోజు గురువారపు పండుగ రోజున తన ఉపాధ్యాయులు తన ముందే ఉండటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ చిత్రంలో మహిమ, రవీంద్ర విజయ్, సూరిల అభినయం సినిమాకు ప్రధాన ప్రాణంగా నిలుస్తాయని, ఇదొక వినూత్న థియేట్రికల్ అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళ నటుడు సూరి తనదైన శైలిలో మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే తను అనర్గళంగా తెలుగు మాట్లాడటానికి ప్రయత్నిస్తానని చెప్పి అందరినీ నవ్వించారు. సుహాస్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని, బోట్ రేసింగ్ మరియు యాక్షన్ ఎపిసోడ్స్ ఆడియన్స్‌కు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న ఇతర నటినటులు, సాంకేతిక నిపుణులు మాట్లాడుతూ.. సముద్రపు అలల మధ్య, ప్రాణాలకు తెగించి ఈ సినిమాను ఎంతో కష్టపడి షూట్ చేశామని తెలిపారు. ముఖ్యంగా మైత్రి మూవీ మేకర్స్ అధినేత నవీన్ తమకు అందించిన అనూహ్య సహకారాన్ని, ఓటీటీ డీల్స్‌లో ఆయన చేసిన మేలును ప్రొడ్యూసర్ ఎల్రెడ్ కుమార్ కృతజ్ఞతాపూర్వకంగా గుర్తుచేసుకున్నారు. ఈ ఈవెంట్‌కు స్పెషల్ గెస్ట్‌గా విచ్చేసిన ప్రముఖ డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ.. 'మండాడి' చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలు, రషెస్ చూసినప్పుడే ఈ సినిమా ఘనవిజయం సాధించడం ఖాయమని ఫిక్స్ అయ్యానని, భవిష్యత్తులో ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు దక్కుతాయని జోస్యం చెప్పారు. మరో అతిథిగా విచ్చేసిన హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. సముద్రంలో బోట్ షాట్స్ తీయడంలోని కష్టాలను ప్రస్తావిస్తూ, సినిమా మొత్తం సముద్రంలోనే తెరకెక్కించడం సాహసోపేతమని, ఇందుకు యూనిట్ అంకితభావాన్ని కొనియాడాలని అన్నారు. మొత్తానికి, విభిన్నమైన కథాంశంతో, పవర్‌ఫుల్ యాక్షన్ ఎమోషన్స్‌తో, బోట్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌తో రాబోతున్న 'మండాడి' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713